# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 18, జూన్ 2025 | 16 పేజీలు







### ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం

# అభివృద్ధిని ఆగనివ్వం

- ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వేల కోట్లతో సంక్షేమ పథకాలు
- రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నం..
- రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి క్యాబినెట్ కృషి చేస్తుంది..
- సబ్ స్టేషన్ల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రిలు మల్లు భట్టి శ్రీధర్ బాబు


2 లో..




భూపాలపల్లి, ప్రభాతవార్త : ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం.. అభివృద్ధిని ఆగనివ్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామంలో నూతనంగా రూ. 140 లక్షలతో నిర్మించిన సబ్ స్టేషన్ ను ప్రారంభించారు.



# మట్టి దందా

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి**

### బయ్యారం పెద్ద చెరువులో రాత్రి వేళ అక్రమ మట్టి తోలకాలు..

- శని,ఆదివారం అయితే చాలు మట్టి అక్రమార్కులకు పండగే
- చెరువు దగ్గర ఎత్తయినా ప్రదేశంలో గుట్టలుగా మట్టి డంపులు ఏర్పాటు
- చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు


2 లో..


బయ్యారం, ప్రభాత వార్త : మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నామాలపాడు పరిధిలో ఆదివారం రాత్రి బయ్యారం పెద్ద చెరువు మట్టి కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తొలకాలు సాగిస్తున్నారు. బట్టి యజమానులు వక్రమార్గంలో ప్రభుత్వ ఆదాయానికి రాయాల్టికి గండి కొడుతూ శనివారం, ఆదివారం రాత్రి వేళల్లో నిబంధనలు ఏవి మాకు లేవంటూ రాజు మార్గంలో రాత్రి వేళలో బయ్యారం పెద్ద చెరువులో మట్టిని రెండు జేసిబి యంత్రాల సహాయంతో మట్టి తొవ్వుతూ చెరువు పక్కనే ఉన్న మెట్ట ప్రాంతంలో మట్టిని గుట్టలుగా, డంపులుగా నిలువ చేసుకుంటున్నారు.






# ప్రతి పేదవాడి కలను సాకారం చేస్తాం




2వ పేజీలో...


**రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క అర్హుడికి ఇల్లు..**

**తెల్లం వెంకట్రావు,**

**పారదర్శకంగా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక. దివాకర టి.ఎస్, కలెక్టర్**










## ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం

# అభివృద్ధిని ఆగనివ్వం

**ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వేల కోట్లతో సంక్షేమ పథకాలు**

**రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నం..**

**రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ కృషి చేస్తుంది..**

**సబ్ స్టేషన్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**భూపాలపల్లి, జూన్ 17, ప్రభాతవార్త**

ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం.. అభివృద్ధిని ఆగనివ్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామంలో నూతనంగా రూ. 140 లక్షలతో నిర్మించిన సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం మొరంచపల్లి నుండి మంజూరునగర్ వరకు వరకు సాగిన పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించగా, ఈ ర్యాలీలో అతిథులు ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం మంజూరునగర్లో నవాబుపేట, ధర్మారావుపేట, మంజూరునగర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. రూ.22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నామని తెలిపారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి, కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామున్నారు. ఏడాదిన్నర కాలంలో 57వేల



ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం, మరో 30 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయబోతున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని తీసుకువచ్చామన్నారు. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం రూ. 21,500 కోట్లు ఖర్చు చేసామన్నారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమాలల్లో పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి కలను సాకారం చేస్తాం

**ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క అర్హుడికి ఇల్లు.. తెల్లం వెంకట్రావు,శాసనసభ్యులు భద్రాచలం.**

**పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక.దివాకర టి.ఎస్, కలెక్టర్**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం వాజేడు మండల రైతు వైదిక లో, వెంకటాపురం మండలం మార్కెట్ యార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అందజేశారు.సోషల్ మీడియా దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలి. తెల్లం వెంకట్రావు, శాసనసభ్యులు, భద్రాచలం నియోజకవర్గం.ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం.వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదన్నారు.వెంకటాపురం మండలంలలో ఏ ఒక్కరికీ ఇల్లు రాలేదని అన్నారు. పేదవాడి కల సాకారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.మండలంలలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామంలో ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం జరుగుతోందని తెలిపారు.మొదటి దఫాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందని, రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయిలో ఉందని, ఇందుకు ప్రభుత్వం, అధికారుల కృషి ఎంతగానో ఉందని తెలిపారు.సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక. దివాకర టి.ఎస్, కలెక్టర్, ములుగు జిల్లా. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు.రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, శాసన సభ్యులు తెల్లం వెంకట్రావుల చొరవతో ఈ నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు.జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ముందు పంచాయతీ సెక్రటరీ దృష్టిలో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సూర్య నారాయణ,మండల ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.





## బయ్యారం పెద్ద చెరువులో రాత్రి వేళ అక్రమ మట్టి తోలకాలు..

*శని,ఆదివారం అయితే చాలు మట్టి అక్రమార్కులకు పండగే.*

*చెరువు దగ్గర ఎత్తయినా ప్రదేశంలో గుట్టలుగా మట్టి డంపులు ఏర్పాటు.ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.*

*చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు.*

**బయ్యారం, ప్రభాత వార్త,జూన్ 16 :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నామాలపాడు పరిధిలో ఆదివారం రాత్రి బయ్యారం పెద్ద చెరువు మట్టి కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తోలకాలు సాగిస్తున్నారు.బట్టి యజమానులు వక్రమార్గంలో ప్రభుత్వ ఆదాయానికి రాయల్టికి గండి కొడుతూ శనివారం, ఆదివారం రాత్రి వేళల్లో నిబంధనలు ఏవి మాకు లేవంటూ రాజు మార్గంలో రాత్రి వేళలో బయ్యారం పెద్ద చెరువులో మట్టిని రెండు జేసిబి యంత్రాల సహాయంతో మట్టి తొవ్వుతూ చెరువు పక్కనే ఉన్న మెట్ట ప్రాంతంలో మట్టిని గుట్టలుగా,డంపులుగా నిలువ చేసుకుంటున్నారు.దీని ద్వారా మైనింగ్ శాఖకు రావాల్సిన రాయల్టీ లక్షల రూపాయిలకు గండిపెడుతున్నారు.అక్రమ మట్టి తోలకాలు అరికట్టవలసిన అధికారులు మీనా వేషాలు లెక్కడుతూ మాకేమీ పట్టవంటూ అక్రమ మట్టి తోలకాలపై కన్నెత్తి చూడకపోవడంపై మండల ప్రజలలో స్థానికులలో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.మండలంలో సుమారుగా 30 నుంచి 40 ఇటుక బట్టీలు తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.వీటిలో కొన్ని బట్టీల యజమానులు,తమ రాజకీయ పలుకుబడి తో ఎటువంటి అనుమతి లేకుండా,తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.బట్టి వ్యాపారులు తమ మట్టి కోసం అనుమతుల లేకుండా చెరువు శిఖం భూములలో కొంతమంది ఎటువంటి సేద్యం చేయకున్నా గతంలో రెవెన్యూ అధికారులు సుమారుగా వందల మంది రైతులకు,నామలపాడు,రాయకుంట చెరువు, ముందు కొత్తగూడెం, సుద్దరేవు, కిష్టాపురం, కాచన పల్లి, మూలపోచారం గ్రామాల రైతులకు సాగు పట్టాలు ఇచ్చి ఉన్నారు.ఇదే అదునుగా భావించి శిఖం భూములలో సేద్యం కానీ భూములను రికార్డులలో చూపెట్టి మైనింగ్ శాఖ ద్వారా మట్టి అనుమతులు పొంది,తమకు కావలసిన మట్టిని మైనింగ్ శాఖకు రాయల్టీ ద్వారా క్యూబిక్ మీటర్ కి 45 రూపాయలు చొప్పున మీ సేవ ద్వారా ఆన్లైన్ ద్వారా చెల్లించి మట్టిని తరలిస్తున్నారు.ఇంతవరకు బాగానే ఉన్నా, కొంతమంది నిబంధనలకు తూట్లు పొడుస్తూ,మైనింగ్ శాఖ,రెవిన్యూ,ఐబి శాఖ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు.గుట్టలుగా మట్టి డంపులు..!చెరువులో మట్టిని పలుచోట్ల డంపులుగా నిలువ చేసిన మట్టి సుమారుగా 1500 నుండి 2000 ట్రాక్టర్ ల మట్టి డంపులుగా నిల్వ చేసి, నిలువచేసిన మట్టి ని బట్టి యజమానులు, తమ తమ భట్టిలలో ఉన్న మట్టి వాడకం తర్వాత,నిల్వ చేసిన మట్టిని (డంపులను) అన్ సీజన్ టైములో ట్రాక్టర్ లతో వారి,వారి బట్టీలకు తరలించనున్నట్లు స్తానికులు ఆరోపిస్తున్నారు.ఇరిగేషన్ అధికారి కృష్ణ వివరణ కోరగా....బయ్యారం చెరువు మట్టి అనుమతులపై ఇరిగేషన్ శాఖ ఎటువంటి అనుమతులను మంజూరు చేయలేదు.చెరువు శిఖం భూములలో గతంలో రెవెన్యూ అధికారులు మట్టి కోసం రైతుల పట్టా శిఖం భూములలో మట్టి అనుమతులు ఇచ్చారు.మట్టి విషయంపై మాకేమి సంబంధం లేదు. మహబూబాబాద్ జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణను వివరణ కోరగా..బయ్యారం చెరువు మట్టి అక్రమ తోలకాలపై వివరణ కోరగా మే 14 నుండి మే 30 వరకు నామాలపాడు ఇటుక బట్టి వారు ఏడుగురు మాత్రమే మా నుండి అనుమతి తీసుకుని ఒక్కొక్కరు 300 నుండి 500 క్యూబిక్ మీటర్లకు మాత్రమే ఆన్ లైన్ ద్వారా అనుమతి పొంది మట్టి తీసుకున్నారని,ఈ మధ్యకాలంలో ఎవరికి మా శాఖ నుండి మట్టి అనుమతులు మంజూరు చేయలేదు. ఎవరైనా రాత్రి సమయంలో చెరువు శిఖం భూమిలో అక్రమ మట్టి తోలకాలు చేసినట్లయితే,వారి అక్రమ డంపులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,చర్యలు తీసుకునేందుకు,తాహశీల్దార్ కు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని దీనిపై రెవెన్యూ ,పోలీస్,ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా రైడింగ్ నిర్వహించి, యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.బయ్యారం మండల తాహశీల్దార్ నాగరాజు వివరణ కోరగా.....బయ్యారం పెద్ద చెరువు పరిధిలో ఈ సంవత్సరం జూన్ 1 నుండి నేటి వరకు ఎవరికీ శిఖం రైతులు పట్టా భూముల నుండి మట్టి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదు.ఎవరు మట్టి అనుమతులు పొందలేదు.ఎవరైనా అక్రమ మట్టితోలకాలు నిర్వహిస్తే,రెవిన్యూ యాక్ట్ ప్రకారం, వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రొఫేసర్ ఐలయ్య కుటుంబానికి మంత్రి పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన ప్రొఫేసర్ ప్రభుత్వ ఎక్స్‌ఫర్డ్ కమిటి వైస్ చైర్మన్ కంచ ఐలయ్య కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ఇటీవలే ప్రొఫేసర్ ఐలయ్య సోదరుడు కంచ కట్టయ్య మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి మంగళవారం గ్రామానికి చేరుకొని మృతుడు కట్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ కట్టయ్య మృతి తీరని లోటన్నారు. సైన్స్ మంత్రిగా పేరుగాంచిన కట్టయ్య ఎంతో మందికి ఆదర్శనీయుడన్నారు. మూడనమ్మకాలను రూపుమాప్పి సైన్స్ పరిజ్ఞానాన్ని పెంచేందుకు కృషి చేశాడన్నారు. అలాంటి వ్యక్తుల ఆశయ సాధనకు పాటుపడాలన్నారు.




-ఎమ్మెల్సీ దయాకర్ పరామర్శ....

కాగా రాష్ట్ర ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రొఫేసర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మూడనమ్మకాలను వీడి సైన్స్‌ను ప్రోత్సహించడం ఎంతో గర్వకారణమన్నారు. నాడు కాంగ్రెస్ నేతలు సైన్స్‌ను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. నేటి తరానికి కట్టయ్య ఐలయ్య సోదరులు మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ఓబిసి చైర్మన్ వీరన్నయాదవ్, సుభాష్, కాసాని వీరయ్య, ఓయు జేఏసి నాయకులు కొంగల పాండు, రమేష్, వెంకట్‌నాయక్, శివలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మంత్రి పొన్నంను సన్మానించిన ఓర్సు తిరుపతి

నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర రవాణా శాఖమంత్రి, బీసీ వెల్ఫేర్ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రాగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి మంత్రి ప్రభాకర్‌గౌడ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి పాటుపడాలని చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఎన్నో ఏండ్ల నుంచి వెనుకబాటు తనంలో కొట్టుమిట్టాడుతున్న బీసీల అభివృద్ధికి కృషి చేయాలని తిరుపతి కోరారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నియోజకవర్గంలో బీసీల అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. ఆయనతో పాటు పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మలు ఉన్నారు.

## అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు

చెన్నారావుపేట, జూన్ 17, ప్రభాతవార్త



పేదింటి కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు వరం లాంటిదని, విడతల వారిగా అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని పాతముగ్ధుంపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి సొంతింటి కల సహకారం కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కల సహకారం అవ్వడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని పాతముగ్ధుంపురం గ్రామ ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని విడతల వారిగా అర్హత ఉన్న వారికి ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్‌లు బండారి సత్యం, ననుమాస కర్ణాకర్‌గౌడ్, నాయకులు రంజిత్‌కుమార్, గుర్రం బిక్షపతి, గ్రామ సిబ్బంది సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరావుపేటలో అమ్మమాట అంగన్‌వాడిబాట కార్యక్రమం

ఖానాపురం, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాధవి ఆధ్వర్యంలో మంగళవారం అమ్మమాట అంగన్‌వాడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాధవి మాట్లాడుతూ జూన్ 11 నుండి 17 వరకు అమ్మఒడి అంగన్‌వాడి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. పిల్లలు పుట్టినప్పటి నుండి ఆరు సంవత్సరాలు వరకు పిల్లల మెదడు ఎదుగుదల బాగుంటుందని అన్నారు. అంగన్‌వాడి పిల్లలకు ఆటపాటలతో పాటు విద్యనభ్యాసించడం కూడా నేర్పిస్తామని తెలిపారు. అంగన్‌వాడి టీచర్లు రాణి, ఐలమ్మ, మంజుళతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో పుస్తకాల పంపిణి

చెన్నారావుపేట, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పుస్తకాల పంపిణి చేపట్టారు. 2025-26 నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ప్రభుత్వం నుండి విద్యార్థులకు నూతన పుస్తకాలు మంజూరి అయ్యాయి. ఈ మేరకు ప్రిన్సిపాల్ సిహెచ్.జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పుస్తకాలు ఎంతో విలువైనవన్నారు. విద్యార్థులు సమయాన్ని వృదా చేయకుండా చదువులపై దృష్టిపెట్టి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. కాగా అమీనాబాద్ మోడల్ పాఠశాల మెరుగైన ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

నెక్కొండ, జూన్ 17, ప్రభాతవార్త

రేపు నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య కోరారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 19(రేపు) గురువారం ఉదయం 10.30 గంటలకు మహేశ్వరం గార్డెన్స్‌లో నిర్వహించబడు సమాశానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ జడ్పిటిసి సరోజ హరికిషన్‌నాయక్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి గాదె భద్రయ్య, కొణిజేటి బిక్షపతి, మెండే వెంకన్న, బోల్లెబోయిన వీరస్వామి, దాసరి శ్రీనివాస్, ఈదునూరి యాకయ్య, తోట సాంబయ్య, ఈదునూరి వెంకన్న, వాగ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలు బాలల పౌష్టికాహార బాండాగారాలు

నల్లబెల్లి, జూన్ 17, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే అంగన్వాడీ కేంద్రాలు బాలల పౌష్టికాహార బాండారాగాలు అని నారక్కపేట పంచాయతీ కార్యదర్శి బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నారక్కపేట గ్రామం అంగన్వాడీ సెంటర్లో అట్టహాసంగా అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా బాలబాలికలకు అక్షరభ్యాస కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, ఎం.శరణ్యల అధ్యక్షతన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యదర్శి బాలబాలికలచే అక్షరభ్యాసం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలబాలికల ఆరోగ్యం, ఎదుగుదల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారన్ని అందిస్తున్నారని ఆయన తెలిపారు. అంగన్వాడి సెంటర్‌లను సద్వినియోగపర్చుకోవడం అందరి బాధ్యతని ఆయన కోరారు. ఈ కార్యవక్రమంలో ఆయాలు, సిహెచ్‌లక్ష్మి, సులోచన, బాలబాలికలు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సన్మానం

చెన్నారావుపేట, జూన్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రోడ్డు నిర్మాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బీసీ సంంఘం నాయకులు మంగళవారం సన్మానించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలోని పాపయ్యపేట, గ్రామానికి వచ్చిన సందర్భంగా బీసీ సంఘం నాయకులు మంత్రిని కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం బీసీల సమస్యలపై మంత్రితో చర్చించారు. ఈ కార్యక్రమంలో గోపా సంఘం నాయకులు శ్రీరామగోని సుధాకర్‌గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు, మంచిక రాజుగౌడ్, పంజాల రాజుగౌడ్, పాపయ్యపేట గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.






## భూభారతిలో 302 దరఖాస్తులు

**కాటారం తహసీల్దార్ నాగరాజు**

*కాటారం, జూన్ 17, ప్రభాతవార్త*



భూభారతి రెవెన్యూ సదస్సులలో మంగళవారం 302 దరఖాస్తులు వచ్చినట్లు కాటారం తహసిల్దార్ ఏ నాగరాజు తెలిపారు. కాటారం మండలంలోని నస్తరుపల్లి రఘుపల్లి గ్రామంలో నిర్వహించిన సదస్సులలో నస్తరుపల్లి సదస్సులో 89 రఘుపల్లికి సంబంధించిన సదస్సులు 213 మొత్తం కలిపి 302 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు. కావున కాటారం మండలంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకన్న, భూభారతి మండల కో ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

*మహదేవపూర్, జూన్ 17, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ ఎస్సీ కాలనీ లో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మండల ఇన్చార్జి అంబాల చంద్రమోళి సూచన మేరకు మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు కాలువ మల్లయ్య, గ్రామ అధ్యక్షులు పేట రాజు సమ్మయ్య, ఉపాధ్యక్షులు అంబాల సంజీవ్, కార్యదర్శి నిట్టూరి అంకయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డు రమేష్, ప్రచార కార్యదర్శిగ పేట రవిని నూతన గ్రామ కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ ...మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జరగబోయే ఊరు ఊరునా దండోరా జెండా జూలై 7న ఘనంగా ఆవిష్కరించుకొని ఈ దేశంలోనే మాదిగ జాతి ఒక శక్తివంతంగా ఎదిగి సబ్బండ కులాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న గౌరవ మందకృష్ణ మాదిగ ఈ క్రమంలో జాతి చేసిన పోరాటాలు ఎన్నో ఉన్నాయని సామాజిక న్యాయం సాధించిన తరుణంలో విజయోత్సవాలు చేసుకోవాలని, మండలంలో గ్రామాల ప్రజల యొక్క దండోరా విజయాలని అందిపుచ్చుకున్న ప్రతి ఒక్కరు జూలై 7న జెండా కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరి సారయ్య, పేట దేవేందర్, మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంత్రి రవితేజ, చింతకుంట సదానందం, చింతకుంట రాము తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి తోట జనార్ధన్ ఆర్థిక చేయు

*కాటారం, జూన్ 17, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని దుబ్బగూడానికి చెందిన గంట జ్యోత్స్నకు ఎంబీబీఎస్ సీటు రావడంతో పై చదువుల కోసం వారి ఆర్థిక పరిస్థితి బాగోలేక పోవడంతో కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ విషయాన్ని తెలుసుకొని ఆమెకు నగదు రూపేన ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తోట బాపు, గంట శ్రావణ్, కొండ తిరుపతితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారులను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలి

**మహదేపూర్ సిడిపిఓ ఆర్. రాధిక రెడ్డి**

**అంకుషాపూర్ అంగన్వాడి కేంద్రంలో**

**అమ్మ మాట అంగన్వాడి బాట**

*కాటారం, జూన్ 17, ప్రభాతవార్త*





రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి సంబంధిత అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని మహదేవపూర్ సిడిపిఓ ఆర్. రాధిక రెడ్డి అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని అంకుషాపూర్ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ రాధిక రెడ్డి హాజరై మాట్లాడారు. అంగన్వాడి సెంటర్లో ఉన్న లబ్ధిదారుల అందరినీ సందర్శించారు. చిన్నారులను గుర్తించి ప్రతి ఒక్కరిని అంగన్వాడీలో చేర్పించాలని అన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయాలని చెప్పారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలకి సొంత అనుభవాలతో నేర్చుకోవడానికి తగిన అవకాశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలకు నేర్పించడానికి నెలవారి సిలబస్ తో వారికి అర్థమయ్యే విధంగా చెప్పడానికి మెలకువలు చెప్పడం జరుగుతుందన్నారు. పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించడానికి అవసరమైన బోధన సామాగ్రిని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి సెంటర్లోనే ఫ్రీ స్కూల్ మెటీరియల్ ఉందన్నారు. పిల్లలకు ఇంగ్లీష్, తెలుగు కథలు, పాటలు, ఆటలు, పూర్వ గణిత భావనలు, పూర్వపఠణం, లికితం పైన అవగాహన కల్పిస్తూ వారికి సరైన విధంగా అవకాశాలను కల్పిస్తూ నేర్చుకోవడానికి పిల్లలలో మేధో వికాసాన్ని పెంచడానికి దోహదపడేందుకు టీచర్స్ కు సూచనలు సలహాలు ఇచ్చి పిల్లల అభివృద్ధికి తోడ్పడే విధంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన స్వేచ్ఛపూరిత వాతావరణంతో పాటు వారికి అవసరమైన శారీరక, మానసిక, సాంఘిక అభివృద్ధిని సాధించడానికి దోహదపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ శివరాణి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ స్వప్న, అంగన్వాడీ టీచర్స్ హీదా బేగం, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రిని కలిసిన మాల మహానాడు నాయకులు

*కాటారం, జూన్ 17, ప్రభాతవార్త*



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబును మాల మహానాడు జిల్లా నాయకులు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా సమస్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్యులు శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు కలిసిన వారిలో మాల మహానాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు రమేష్, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

## డేంజర్ జోన్ లోని ఇండ్లను సేకరించండి

**ఉప ముఖ్యమంత్రి కి నిర్వాసితుల వినతి పత్రం**

*మల్హర్ రావు, జూన్ 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రమైన భూపాలపల్లి పట్టణంలో మంగళవారం పర్యటించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మండల కేంద్రమైన తాడిచర్ల ఉపరితల బొగ్గు గనుల భూ నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల కమిటీ చైర్మన్ దండు రమేష్ మాట్లాడుతూ డేంజర్ జోన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు అనేక రకమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని గాలి కాలుష్యం, దుమ్ము ధూళితో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుందని, ఉపరితల బొగ్గు గనులలో నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ దెబ్బల వలన ఇండ్లు కూలిపోయి ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని జీవించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా డేంజర్ జోన్ పరిధిలోని ఇండ్లను సేకరించి సురక్షిత ప్రాంతానికి తరలించి పునరావాసం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో భూ నిర్వాసిత ప్రజలు పాల్గొన్నారు.

## రైతే రారాజును చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

**రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను**

**అధిక మెజారిటీతో గెలిపించుకోవాలి**

**రైతులందరూ స్థానిక ఎన్నికల్లో**

**కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి**

**కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వోన్న వంశవర్ధన్ రావు**

*కాటారం, జూన్ 17, ప్రభాతవార్త*



కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వం, రైతుల సంక్షేమ ప్రభుత్వం అని జయశంకర్ భూపాలపల్లి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వోన్న వంశవర్ధన్ రావు పేర్కొన్నారు. రైతుబంధు పథకంతో నిన్నటి నుండి రైతుల ఎకౌంట్లో డబ్బులు పడడం చాలా సంతోషంగా ఉందని రైతు బిడ్డగా పేర్కొన్నారు. రైతు బంధు పథకంతో 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీతో పాటు రైతులందరికీ రైతుబంధు ఇవ్వడాన్ని రైతులందరూ స్వాగతించాలని మరియు రాబోయే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో ఐటీ మరియు ఇండస్ట్రీస్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని అయన అన్నారు. రైతు బంధు పంట పెట్టుబడి కింద వేస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి మరియు ఐటి అండ్ ఇండస్ట్రీస్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మైనర్లతో వాహనాలు నడిపిస్తే యజమానులపై కేసులు

**కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

*కాటారం, జూన్ 17, ప్రభాతవార్త*




మెనర్లకు వాహనాలు ఇచ్చి, నడిపించే వారిపై కఠిన చర్యలు తప్పవని కాటారం డీఎస్సి సూర్యనారాయణ హెచ్చరించారు. కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బస్వాపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలుడుతో ట్రాక్టర్ యజమాని వెన్నపురెడ్డి సమ్మయ్య ట్రాక్టర్ తో పనిచేయిస్తుండగా యజమాని, ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మైనర్లతో పనులు చేస్తే బాల కార్మిక చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి నడిపించిన పని చేయించిన సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# సమస్యల వలయాలుగా మారిన ప్రభుత్వ పాఠశాలలు

## తక్షణమే సమస్యలను పరిష్కరించాలి

## పీడీఎస్‌యూ డిమాండ్

*జూన్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రభుత్వ మర్కాజి హై స్కూల్, ప్రభుత్వప్రాక్టీసింగ్ హై స్కూల్, ప్రభుత్వ హైస్కూల్ మొదలైన ప్రభుత్వ హైస్కూల్లో సర్వే నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమస్యల వలయంగా మారాయని ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు లేక పిల్లలు అనేకమైన




ఇబ్బందులు పడుతున్నారని, మూత్రశాలలో ఉన్న స్కూల్ లలో స్కావెంజర్ లేక వాటర్ సౌకర్యం లేక దూర్వసన తో అశుభ్రంగా ఉన్నాయని, 1000 మందికి ఒకె పి ఈ టి స మాస్టర్ ఉన్నారు, మరొక పి ఈ టి మాస్టర్ ని నియమించాలని మరి కొన్ని స్కూళ్లలో త్రాగునీరు కూడా లేదని విద్యార్థులు ఇంటి నుండి ఎవరి నీరు వారే ఇంటి నుండి తీసుకొస్తున్నారని, తరగతి గదులు శుభ్రం చేయడం లేదని, కొన్ని స్కూళ్లల్లో క్లాసులు చెప్పడానికి సబ్జెక్టు టీచర్లు పూర్తి మొత్తంలో లేకపోగా, మరికొన్ని స్కూళ్లలో టీచర్లు రిటైర్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తక్షణమే వీరి ఖాళీలలో టీచర్లను నియమించాలని, మధ్యాహ్నం భోజనం సరిగ్గా అందించాలని, కొన్ని పాఠశాలలో గ్రంథాలయాలు లేకపోగా ఉన్న స్కూళ్లలో తెరవడం లేదని అందరి విద్యార్థులకి పాఠ్య పుస్తకాలు మరియు స్కూల్ డ్రెస్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి అని మరి కొన్ని స్కూల్లో ల్యాబ్ సౌకర్యం లేదని డిజి క్లాస్ సౌకర్యాలు కూడా లేవని ఉన్న స్కూల్లో ఉపయోగం లేవని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థులు వంశీ ,రూపేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ కు ఓటేసి స్థానిక ఎన్నికలలో మళ్లీ మోసపోవద్దు

### ఓట్ల కోసమే రైతు భరోసా

### పిఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి

*శాయంపేట,జూన్17, (ప్రభాతవార్త)*



స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ ఓటు వేసి మోసపోవద్దని పిఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి అన్నారు. శాయంపేట మండలం మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతులకు రైతు భరోసాని ఎర వేస్తున్నారని అన్నారు. 18 నెలల్లో 600 పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ గెలిచాక 18 నెలలు 4దఫాల రైతు భరోసా కు ఎగనామం పెట్టారని పేర్కొన్నారు. రైతు భరోసా 25!! శాతం మంది రైతులకు కూడా పడలేదని అన్నారు. రైతు రుణమాఫీ కూడా ఒక బోగసేనని, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసమే ఈ డ్రామా అని ఈ సందర్భంగా మండిపడ్డారు.

## బీసీ టీచర్స్ అసోసియేషన్‌ను బలోపేతం చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 17 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్‌ను బలోపేతం చేయాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన మొదటి సమావేశంలో తీర్మానం చేశారు. గతంలో బీసీ టీచర్స్ అసోసియేషన్‌కు బాధ్యులుగా వ్యవహరించిన ఆచార్య నరసింహచారి ఆచార్య శాస్త్రి ఆచార్య సుంకరి జ్యోతి, ఆచార్య స్వర్ణలతలు పాల్గొని మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ అసోసియేషన్ సమిష్టిగా పనిచేయాలని కోరారు. 77సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో వెనుకబడిన వర్గాలకు జాతీయ విద్యా సంస్థలలో రాష్ట్ర విద్యా సంస్థలలో దక్కాల్సిన సహజ న్యాయమైన వాటా దక్కటం లేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. దేశంలో ఉన్న 45సెంట్రల్ యూనివర్సిటీలలో ఓబీసీ ప్రొఫెసర్లు కేవలం నాలుగు శాతం మాత్రమే ఉన్నారంటే బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అర్థం చేసుకోవచ్చు అని అభిప్రాయపడ్డారు. ఈ అసోసియేషన్ రెగ్యులర్ కాంట్రాక్టు పార్ట్ టైం అధ్యాపకులను కలుపుకొని అధ్యాపకుల ఉద్యోగుల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బీసీ టీచర్ల తదుపరి కార్యక్రమాలను నిర్వహించడానికి డాక్టర్ నాగయ్య, డాక్టర్ కృష్ణ, డాక్టర్ రమేష్, డాక్టర్ సునీత, డాక్టర్ శ్రీలత, డాక్టర్ కిరణ్ కన్వీనర్లుగా నియమించబడ్డారు. ఈ సమావేశంలో సుమారు 40మంది కాంట్రాక్టు పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. మరో మీటింగ్ లో పూర్తి కార్యవర్గ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుంటామని తెలియజేశారు.

## విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ

*తొర్రూరు జూన్ 17 ప్రభాతవార్త*

మండలంలోని మాటేడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులను పంపిణీ చేయడం అభినందనీయమని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. వెలికట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్ సహకారంతో మంగళవారం విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు సునీత రాజేందర్ అండగా నిలిచి టై బెల్టులను అందించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థుల తల్లదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలోనే చేర్పించాలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి శుభ్రత పాటించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జె. ఉప్పలయ్య, ఎపీసి ఛైర్మెన్ యాకమ్మ, రజని, సరిత, సంధ్య, ఉమేశ్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

### -గోగుల రాణా ప్రతాప్

*నల్లబెల్లి, జూన్ 17, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఆసరవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు పోరిక బద్రు, మహ్మద్ అలీ ఆ పార్టీ సీనియర్ నాయకులు నునావత్ సత్యనాయక్, పొన్నాల లింగారెడ్డి, ఈర్ల రాజు, పొన్నాల కిషన్, మునిసాల శివ, గుగులోతు నరసింహ, గుగులోతు బాలు, మాలోతు మోతిలాల్, పరికి సాగర్‌తో పాటు 30 కుటుంబాలు బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో రాణాప్రతాప్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ దేశం మొత్తం ప్రధాని నరేంద్రమోడి ఏన్డీఏ ప్రభుత్వం వైపు చూస్తుందని ఆయన గుర్తు చేశారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని గుర్తు చేశారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరితమైన వాగ్దానాలు చేసి గద్దెనెక్కి ప్రజలను అన్ని విధాల మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు భారతీయ జనతా పార్టీతోనే అన్ని విధాల న్యాయం జరుగుతుందని భావించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పాలకమండలిలో కీలక నిర్ణయాలు

*ఎడ్యుకేషన్ కేయు, జూన్ 14, ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ 154వ పాలకమండలి సమావేశం హైదరాబాద్ సెక్రటేరియట్ లో కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ విద్యా ముఖ్య కార్యదర్శి యోగితారానా స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్య కార్యదర్శి దేవసేన కేయూ పాలకమండలి సభ్యులు హాజరై 2010 సంవత్సరానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియమాకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కేయూ వార్షిక ఆర్థిక సంబంధిత అంశాలను అప్రూవల్ చేశారు. దాదాపు 20 ఎకరాలలో సుమారు 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు ఆమోదం తెలిపారని, మిగతా అన్ని అంశాలు డిఫర్ చేయడం జరిగిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రన్ కేయూ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

*శాయంపేట,జూన్17, (ప్రభాతవార్త)*



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో తిరుగుతూ తల్లిదండ్రులకు వివరించారు. శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో మంగళవారం వాడ వాడల తిరుగుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్ మాట్లాడుతూ..తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రాగిజావ, విశాలమైన క్రీడా ప్రాంగణం, విద్యార్థుల వ్యక్తిగత పర్యవేక్షణ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం చే నాణ్యమైన విద్య అందిస్తుందని గ్రామ ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆలోచించి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకి పంపించాలని కోరారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో చక్కని విద్య బోధన అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు వి. అంజలి, ఎస్.కె చాంద్ పాషా, ఏ శ్రీనివాస్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కి అంతరాయం కల్గించవద్దు,

### హన్మకొండ సిఐ మచ్చ శివకుమార్

*జూన్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



హన్మకొండ బస్ స్టాండ్ దగ్గర ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మంగళవారం ఆటో డ్రైవర్లను పోలీస్ స్టేషన్ కి పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. బస్టాండ్ దగ్గర ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అందరూ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, వెహికల్ ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, తాగి వాహనం నడపారాదని, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణికులను సురక్షి తంగా గమ్యస్థానం చేరుస్తూ పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. టాస్క్ రీజినల్ సెంటర్ లో శిక్షణ పొందిన వారి ఎంపిక కార్యక్రమం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, పి.జి. విద్యార్థులకు, ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గురువారం(తేది:19062025) నాడు ఉదయం10.00 గంటలకు జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ కార్యాలయంలో జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో టాస్క్ రీజినల్ సెంటర్ ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతలో ప్రతిభ నైపుణ్యాలు పెంపొందించడానికి టాస్క్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు హైదరాబాద్, ములుగు, వరంగల్ లలోని సాబిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, దితిళీళీ4గ, టాటా స్ట్రీవ్, జస్ట్‌డియల్, జహ్నవి కమ్యూనికేషన్, హెచ్ బి డి ఫైనానెన్స్, షాన్ముక్ బయో ఆర్గానిక్స్, ముథూట్ మైక్రోఫిన్ లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్ పేటీఎం, ఆదిత్య ఆర్గానిక్ ఈ సి ఓ టెక్నాలజీ, ఎస్ఎస్ఎస్వి సొల్యూషన్స్, కేపిఆర్ డెవలపర్ల కంపెనీలలో.....ట్రైనీ, ప్రాసెస్ అసోసియేట్, హెచ్ఆర్ రోల్స్, ట్రైనీలు, బిడిఇ, ప్లేస్‌మెంట్ మేనేజర్, నాన్ వాయిస్ ప్రాసెస్, సాఫ్ట్‌వేర్ డెవలపర్, డిజిటల్ మీడియా ఎగ్జిక్యూటివ్స్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్, ఫుడ్ అండ్ పానీయాలు స్టీవార్డ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ బిడిఇ !! టెలి సేల్స్, హెచ్ఆర్ రిక్రూటర్లు !! బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఆఫీసర్లు, టెలి మార్కెటింగ్ ఆఫీసర్లు, !! ఫీల్డ్ సేల్స్ ఆఫీసర్లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ అడ్మిన్ ఎగ్జిక్యూటివ్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, గ్రూప్ లీడర్, టీమ్ లీడర్, ట్రైనీ అసోసియేట్, టెలికాలర్లు, మార్కెటింగ్ మేనేజర్లు, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ కు తెలియజేసినారు. ఈ యొక్క జాబ్ మేళా అవకాశాన్ని జిల్లా కేంద్రం లోని టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని వారి యొక్క కుటుంబానికి తోడ్పాటుగా ఉండి సమాజంలో ఒక గౌరవప్రదంగా గుర్తింపుతో జీవించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర సమాచారం కొరకు ములుగు టాస్క్ సెంటర్ కోఆర్డినేటర్ మురళి సెల్ నెంబర్. 96184 49360 కు సంప్రదించగలరన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత



*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు నిర్వహించారు. గత సంవత్సరం మలేరియా డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా నమోదైన గ్రామాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో ఫీవర్ సర్వే, ఆంటీ లార్వా స్ప్రే, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నీటి నిలువలపై మూతలు పెట్టడం, నీటి గుంటలలో ఆయిల్ బాల్ వేయడం లాంటి చర్యలతో మలేరియా డెంగు వ్యాధులపై నిరంతర నిఘా పెట్టాలని, జిల్లాలో ఏ గ్రామంలోనైనా మలేరియా, డెంగు వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే లార్వాలను తొలగించడం, యాంటి లార్వా స్ప్రేచేయడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం లాంటి చర్యలు వెంటనే చేపట్టాలని, కీటక జనిత నియంత్రణ కార్యక్రమంలో పనిచేస్తున్న సబ్ యూనిట్ ఆఫీసర్స్ కు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆంటీ లార్వాస్ప్రే టీనోపాస్, మలేరియా చికిత్స మందులను అందుబాటులో ఉండేటట్లు చూడాలని తెలిపారు. అంతేగాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా పరీక్షలు చేసే మైక్రోస్కోప్ ల పనితీరును సమీక్షించాలని వివరించారు. మండలాల వారిగా పంచాయతీరాజ్ శాఖలోని గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులకు కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగు దోమల పుట్టుక, అరికట్టే చర్యలపై సమావేశం నిర్వహించి వివరించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల నైపుణ్యాన్ని పెంపొందించడానికి అవసరమైన వారికి శిక్షణ కూడా ఇప్పించాలని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు దోమలు కుట్టకుండా, పుట్టకుండా చేయు చర్యలపై నిరంతర అవగాహన కల్పించే బాధ్యత సబ్ యూనిట్ ఆఫీసర్లదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీటకజనిత నియంత్రణ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకాంత్ తల్లి ఆరోగ్యం, పోషకాహార జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ డెమో సంపత్ ఏ ఎం ఓ దుర్గారావు , సురేష్ బాబు సబ్ యూనిట్ ఆఫీసర్స్ డిఇఓ సతీష్ పాల్గొన్నారు.


# ఏసిబీ కి దొరికిన ములుగు డీఈఓ ను సర్వీస్ నుండి తొలగించాలి



**ములుగు, జూన్ 16, ప్రభాతవార్త :** ఎసిబికి దొరికిన ములుగు జిల్లా శాఖ విద్యశాఖ అధికారి పాణిని సర్విస్ నుండి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని అవినీతి అక్రమాల గురించి గతంలో అనేకసార్లు పై అధికారులకు, తెలియజేసినప్పటికి చర్యలు తీసుకోలేదని, దాని ఫలితమే నేడు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోనే నిస్సిగ్గుగా, బరితెగించి లంచం తీసుకుంటూ , ఏసిబికి పట్టబడి జిల్లా విద్యాశాఖ పరువును బజారుకీడ్చారని తెలియజేశారు. పాఠశాలల్లో విద్యాబోధనకు దూరమైన కొంతమంది ఉపాధ్యాయులను దళారులుగా ఏర్పాటు చేసుకొని జిల్లా విద్యాశాఖాధికారి గత మూడు సంవత్సరాల నుండి విచ్చలవిడిగా అవీనీతికి పాల్పడ్డాడని ఇతని అవినీతి అక్రమాల పై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సర్దుబాటు, బదిలీలు, పదోన్నతులలో అక్రమాలకు పాల్పడ్డారని, అక్రమ వసూళ్లకు తెగబడ్డారని తెల్పారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయులను మైదాన ప్రాంతాలకు సర్దుబాటు చేసి వసూళ్లకు పాల్పడి ఏజేన్సీ ప్రాంత విద్యార్థులకు విద్యను దూరం చేసిన నీచ చరిత్ర ములుగు జిల్లా విద్యాశాఖాధికారిదని తెలియజేశారు. అవినీతి పరుల కోటరిగా నున్న జిల్లా విద్యాశాఖను సమగ్రంగా ప్రక్షాళన చేయనిచో భవిష్యత్తులో ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.

# రైతుకు జీలుగా విత్తనాల భారం

**30 కిలోల బ్యాగుకు రూ. 2140గతంతో పోలిస్తే రెండింతలు పెరిగిన విత్తన ధర**



**ములుగు, జూన్ 16, ప్రభాతవార్త :** రైతుకు జీలుగ విత్తనాల ధర భారంగా మారింది. రసాయన ఎరువులు వాడొద్దని చెబుతున్న ప్రభుత్వం పచ్చి రొట్ట సాగుకు ప్రోత్సాహం కరువైంది. గత సంవత్సరంతో పోలిస్తే జీలుగా విత్తనాల ధర రెండింతలు కావడంతో రైతులు పచ్చి రొట్ట వేసుకోవడానికి ముందుకు రావడం లేదు. గత సంవత్సరం జీలుగా విత్తనాలు 30 కిలోల బ్యాగుకు 1116 రూపాయలు ఉండగా, ఈ సంవత్సరం జీలుగు విత్తనాల ధర 30 కిలోల బ్యాగు 21 వందల నలభై రూపాయలకు పెరిగింది. 30 కిలోల జీలుగ విత్తనాల బ్యాగు రెండున్నర ఎకరాల భూమిలో వేసుకోవచ్చు. రెండు నెలల తర్వాత ఏపుగా పెరుగగా దానిని దుక్కిలో దున్ని పచ్చిరొట్టగా తయారు చేసుకుంటారు. దీనితో భూసారం పెరిగి పంట దిగుబడి అధికమవుతుంది. అయితే జీలుగ విత్తనాలు ధర ఊహించని రీతిలో రెండింతలు పెరగడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచగా, వాటిని కొనుగోలు చేసేందుకు రైతులు ముందుకు రావడం లేదు. 30 కిలోల బ్యాగు జీలుగ విత్తనాల ధర రూపాయిలు 4200 ఉండగా సబ్సిడీ పోను రూ.2140 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అయినప్పటికీ గతంతో పోలిస్తే, విత్తనాలు ధర రెండింతలు కావడంతో ఇంతగా పెంచడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.




# చెరువు శిఖం భూముల ఆక్రమణదారులకు నోటీసులు

..ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త.





మంగపేట మండలం, నర్సాపురం బోరు శివారులోని ఉప్పల నర్సయ్య చెరువు శిఖం భూములు కబ్జాదారుల కోరల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఉప్పల నర్సయ్య చెరువు కింది ఆయకట్టు రైతుల ఆందోళనతో చెరువు శిఖం భూములు కబ్జాదారుల ఆక్రమణపై రెవిన్యూ అధికారులు ముందుకు కదిలారు. శిఖం సర్వేనెంబర్ 56 ఖాల్సాలోని 60 శాతం భూమి ఆక్రమణకు గురైనట్లు రెవిన్యూ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. శిఖంలోని సుమారు 16 మంది రైతులు చెరువు ఆక్రమణకు పాల్పడ్డట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న రెవిన్యూ రికార్డుల ప్రకారం తాత్కాలిక సర్వే నిర్వహించామని, ఉమ్మడి జిల్లా కేంద్రంలోని సర్వే, భూరికార్డుల కార్యాలయం నుంచి రికార్డులు తెచ్చి ఆక్రమణలకు పాల్పడ్డ రైతులకు నోటీసులు ఇచ్చి శిఖం భూమిలో త్వరలోనే కందకం తీయనున్నట్లు తెలిపారు. బుధవారం నుంచి సర్వేయర్లకు ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు కోసం శిక్షణ (ట్రైనింగ్) ఇస్తున్నందున సర్వేయర్లు వచ్చిన తర్వాత ఉప్పల నర్సయ్య చెరువుకు సంబంధించిన సర్వే నంబర్ 56 ఖాల్సాలోని భూమిని టీఫన్, సేత్వార్ లో ఫైనల్ చేసి ఆక్రమణదారులకు నోటీసులిచ్చి కందకాల పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారుల వెంట ఆయకట్టులోని రైతులు పాల్గొన్నారు.

# హామీల అమలుపై ప్రశ్నిస్తే నోటీసుల పేరుతో వేధించడం కాంగ్రెస్ పార్టీ మూర్ఖత్వమే

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, బడే నాగజ్యోతి**



**ములుగు, జూన్ 17, ప్రభాత వార్త :** హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు పెట్టి వేధించుడు సరైనది కాదని ములుగు బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. తెలంగాణ తెలంగాణ భవన్లో బడే నాగజ్యోతి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నాయకుల పై కేసులు బనాయించి, కమిషన్లు వేసి ఇబ్బంది పెట్టినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామనిప్రశ్నించకుండా ఉంటారనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం మాత్రమేనని అన్నారు. కేసీఆర్ హరీష్ రావులను కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారనీ, వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారనీ పేర్కొన్నారు. ఏసీబీ విచారణకు మళ్లీ మళ్లీ పిలిచి కాంగ్రెస్ నాయకులు రాక్షస ఆనందం పొందుతున్నారనీఫార్ములాఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ చేసింది కేటీఆర్ అని, ఈ రేసును కేటీఆర్ హైదరాబాద్ కు పరిచయం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు వేసి రాక్షస ఆనందం పొందడం వారి మూర్ఖత్వమే అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు 6 గ్యారంటీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటా మనీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టేదే లేదని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, జిల్లా నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క అర్హుడికి ఇల్లు.
పేదవాడి కలను సాకారం చేస్తున్నాం.
ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు.

**వాజేడు ప్రభాతవార్త** పారదర్శకంగా, పార్టీల కతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం వాజేడు రైతు వైదిక లో, వాజేడు మండలంకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబి ్ధదారులకు మంజూరు ఉత్తర్వులను భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లా డుతూ గత ప్రభుత్వం 10 సంవత్స రాలలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. వాజేడు, మండలంలలో ఏ ఒక్కరికీ ఇల్లు రాలేదని అన్నారు. పేదవాడి కల సాకారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. మండలంలలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన



గ్రామం లో ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం జరుగు తోందని తెలిపారు. మొదటి దఫాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధి దారులకు అందచేయడం జరుగుతుందని, రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయిలో ఉందని, ఇందుకు ప్రభుత్వం, అధికారుల కృషి ఎంతగానో ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ



రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ల చొరవతో ఈ నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ముందు పంచాయతీ సెక్రటరీ దృష్టిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి సూర్య నారాయణ, మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, పంచాయత్ రాజ్ డి. ఈ, ఇంతియాజ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీకాంత్, పి ఏ సి యస్ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య, విద్యుత్ శాఖ ఏ. ఈ అర్షద్, కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, కళ్యాణ్, ప్రసాద్ రాజు , ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

..వాజేడు ప్రభాత వార్త

మండల పరిధిలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అయ్యావారిపేట, పేరూరు మరియు కడేకల్ గ్రామాలలో డాక్టర్ రాహిల్ గారి ఆద్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. అయ్యావారిపేట గ్రామంలో జరిగిన వైద్య శిబిరంలో 50 మందికి పరీక్షలు చేసి చికిత్స చేసి 25 మందికి అసంక్రమిత వ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించి చికిత్స అందుతున్న విధానాన్ని వారి యొక్క ప్రస్తుత పరిస్థితిని గమనించి పరీక్ష చేసి చికిత్స చేసి జీవనశైలిలో వచ్చిన మార్పుల వలన వచ్చే హైపర్ టెన్షన్ (బి పి) మరియు డయాబెటిక్ (షుగర్) జబ్బులు, గుర్తించారు. బిపి ఉన్నవారు రోజుకి ఐదు గ్రాములకు మించకుండా ఉప్పు తీసుకుంటూ ఒత్తిడి లేని జీవన విధానాన్ని అలవాటు చేసుకుని ప్రతిరోజు అరగంట పాటు వ్యాయామం చేయవలెనని తెలియజేశారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి మనం తినే ఆహార పదార్థాలలో ఎక్కువ షుగర్ ఉన్న ఆహారపదార్థాలను తీసుకోకుండా అనగా భూమిలో పండే గడ్డలు మరియు అన్నం మరియు గోధుమలు మితంగా తినాలని తీపి పదార్థాలు అసలే తినకూడదని తెలియజేశారు. వాతావరణ మార్పులు మరియు దోమల వలన వచ్చే వ్యాధుల నుండి దోమలు పుట్టకుండా కొట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటూ దోమతెరలు



వాడుకుంటూ కాచి చల్లార్చిన నీళ్లు తాగవలెనని వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని సలహా ఇచ్చారు. కడేకల్ గ్రామంలో జరిగిన వైద్య శిబిరంలో 35 మంది కి పరీక్షలు చేసాము ఈ గ్రామంలో మలేరియా తీవ్రత ఎక్కువగా ఉంటుంది కనుక సరిహద్దున ఉన్న ఛత్తీస్గడ్ రాష్ట్రంతో వివాహ సంబంధాలు కలిగి ఉండుట వలన బంధువుల రాకపోకలు నిత్యం జరుగుతూ ఉంటాయి కాబట్టి మలేరియా తీవ్రత పెరుగుతుంది దీని అరికట్టుటకు వలసలు వెళ్లిన రాకపోకలు సాగించిన వారి కుటుంబ సభ్యులను గుర్తించి మలేరియా పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని తెలియజేశారు. రెండు గ్రామాలు కలిపి ఐదుగురికి జ్వరాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ, ఏఎన్ ఎమ్ శ్రీదేవి హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, ఏఎన్ ఎమ్ శారద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## ఎస్సైని కలిసిన బీజేపీ శ్రేణులు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



నూతనంగా వెంకటాపూర్ మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చల్లా రాజు ని మంగళవారం బీజేపీ మండల అధ్యక్షులు పైడాకుల మల్లేష్ మరియు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైకి పుష్పగుచ్ఛం అందించి శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్ లాల్, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, అల్లె శోభన్, మండల ఉపాధ్యక్షులు కారుపోతుల దేవేందర్, రెడ్డి శ్రీను, గంగుల రాజ్ కుమార్, గిరిబాబు, కంచు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

తలకు తీవ్ర గాయాలు పరిస్థితి విషమం ఎంజీఎం కు తరలింపు



**ప్రభాతవార్త ఏటూరునాగారం జూన్ 17:** ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన సోయం వరుణ్ 30 సంవత్సరాలు ఏటూరునాగారం సామాజిక వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న సోయం వరుణ్ కుమార్ సోమవారంరాత్రి విధులు ముగించుకుని తన స్వగ్రామమైన భూటారానికి వెళ్లే క్రమంలో తుపాకులగూడెం రోడ్డు పై రాత్రి 8 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు వరుణ్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అరుణ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి దీంతో స్థానికులు వైద్యశాలకు తరలించగావరుణ్ ను స్థానిక వైద్యులు పరిశీలించి తలకు తీవ్ర గాయాలు కావడంతో ఎంజిఎంకు తరలించారు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. తలకు తీవ్ర గాయం కావడంతో సర్జరీ చేసే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు

# బాల్యవివాహాల నిర్మూలనలో పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించాలి

మనమంతా కలిసి బాల్య వివాహ రహిత జిల్లాగా ములుగును రూపుదిదుద్దాం.
బాల్య వివాహ నిరోధక అధికారి !!
సీడీపీఓ ఈపి ప్రేమలత.

**ఏటూరునాగారం రూరల్,జూన్ 17, ప్రభాత వార్త :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో మండలం లోని పంచాయతీ కార్యదర్శులకు బాల్యవివాహల నిషేధ చట్టం 2006 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగము పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల్య వివాహ నిరోధక అధికారిణి మరియు ఏటూరునాగారం సీడీపీఓ ఈపి ప్రేమలత మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ఇప్పటికీ బాల్య వివాహాలు సవాల్ గా మారాయని, మారుమూల ప్రాంతాల్లో వివిధ కారణాలతో బాల్య వివాహాలు నమోదవుతున్నాయని అన్నారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహ నిరోధక అధికారులుగా పంచాయతీ కార్యదర్శులు వ్యవహరించాల్సి ఉన్నందున, బాల్య వివాహల నిర్మూలనలో పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. బాల్య వివాహ రహిత జిల్లాగా ములుగు ను రూపుదిద్దడమే లక్ష్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీవో బి కుమార్ మాట్లాడుతూ ఏటూరునాగ్నార మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ తమ గ్రామ పంచాయతీలను బాలలకు స్నేహ పూర్వకంగా తీర్చిదిద్దేందుకు జిల్లా బాల పరిరక్షణ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆ తదుపరి మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ !! ఓదెలు పంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 పై శిక్షణ ను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివ్ నిషేధ చట్టం 2006 ప్రకారం 18 సం.లు నిండని అమ్మాయిలు !! 21 సం.లు నిండని అబ్బాయిలకు వివాహం చేయడం చటరీత్యా నేరం అని అన్నారు. ఎవరైనా బాల్య వివాహానికి ప్రోత్సహించిన, సహకరించినా, జరిపించిన అటువంటి వారందరికీ చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి 2 సం.లు జైలు శిక్ష మరియు 1 లక్ష రూపాయల జరిమానా ఉంటుందని అన్నారు. మహిళలకు జైలు శిక్ష నుండి మినహాయింపు ఉందని అన్నారు. ఒకవేళ వరుడు మేజర్ అయ్యి ఉంటే అతడికి కూడా ఇదే శిక్ష వర్తిస్తుందని తెలిపారు. వివాహం జరిగినప్పటికీ మైనర్ అయిన భార్యతో లైంగిక సంబంధం కలిగి ఉండటం తీవ్రమైన నేరం గా పరిగణించాల్సి వస్తుందని సుప్రీం కోర్టు తెలిపిందని అన్నారు. ఒకవేళ అలా గనుక జరిగితే ఆ వరుడిపై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేయాల్సి వస్తుందని



వివరించారు. అనంతరం పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ మాట్లాడుతూ ఈ బాల్య వివాహాలను నిరోధించేందుకు చట్టం లో బాల్య వివాహ నిరోధక అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా స్థాయి లో కలెక్టర్ బాల్య వివాహ నిరోధక అధికారిగా వ్యవహరిస్తారని, అదే డివిజన్ స్థాయిలో అయితే ఆర్ డి ఓ, ప్రాజెక్టు స్థాయిలో ఐతే సీడీపీఓ, మండల స్థాయిలో అయితే తహశీల్దారు అలాగే గ్రామ స్థాయిలో అయితే పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు బాల్య వివాహ నిరోధక అధికారులుగా భాద్యతలు వ్యవహరించాల్సి ఉంటుందని వివరించారు. అలాగే పిల్లలకు ప్రమాదకర లేదా అత్యవసర సమయాల్లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 112 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా పిల్లలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీ దివ్య, సిహెచ్ఎల్ కేస్ వర్కర్ వై చంటి, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పేరిట తెలంగాణ ప్రజల సొమ్ము దోపిడీ

**కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు చెక్కుచెదరలేదు!!**

**కాంగ్రెస్ పాలనలో నిరంతర విద్యుత్ !!**

**నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు!!**

**భూపాలపల్లి సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

భూపాలపల్లి, జూన్ 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 8.70 కోట్ల విలువైన సబ్ స్టేషన్ పనులకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూకాళేశ్వరం పేరిట గత ప్రభుత్వం రాష్ట్ర సొమ్ము దోపిడీ చేసినట్లు ఆరోపించారు. అత్యంత ప్రమాదకరంగా డిజైన్ కు, కట్టిన దానికి పొంతనలేదని ఎన్ఎస్ఏ చెప్పినట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టిన ప్రాజెక్టులకు చిన్న పగులు కూడా రాలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని, ఆదాయం లేని కుటుంబాలు ఉండొద్దని, ఆకలితో ఏ ఒక్కరు బాధపడొద్దు అనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్ల విద్యుత్ అదనపు డిమాండ్ వచ్చినా రాష్ట్రంలో ఒక్క నిమిషం అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసిన చరిత్ర రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపారు. ఉచిత విద్యుత్ పథకాల కోసం రాష్ట్ర ప్రజల పక్షాన ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,992 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు.కాళేశ్వరం పేరిట లక్ష కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము దోపిడీ చేసిన బిఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాళేశ్వరం బ్రహ్మాండమని చెబుతుంటే జనం నవ్వుకుంటున్నారని అన్నారు. కాళేశ్వరం కుంగిపోతున్న విషయాన్ని ఫోటోలతో బయటపెట్టింది జర్నలిస్టులు, కాళేశ్వరం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో ఉందని ఎన్ డి ఎస్ ఏ నివేదిక ఇచ్చిందని, చూపెట్టిన డిజైన్ కు కట్టిన దానికి పొంతన లేదని స్పష్టం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ఎస్ .ఆర్ .ఎస్. పి. అంగుళమైనా కదిలిందా, శ్రీపాద ఎల్లంపల్లి కి ఏమైనా ఇబ్బంది వచ్చిందా? నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయి అని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంజనీర్ల పని వారిని చేయకుండా బి ఆర్ ఎస్ నేతలు డిజైన్ చేయడం,



పనుల్లో పూర్తిగా జోక్యం చేసుకోవడంతో పెద్ద ఇబ్బంది వచ్చి పడిందని డిప్యూటీ సీఎం అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు అని ఎన్నికల ముందు టిఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారు, 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడింది.. టిఆర్ఎస్ నేతల పాలన కాలం 2023 మార్చి తో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్లు డిమాండ్ అధికంగా వచ్చింది అయినా ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా రాష్ట్ర ప్రజలకు సేవ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ విజయం సాధించిన లైన్మెన్ నుంచి సిఎండి వరకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు ప్రతి రూపాయిని దోచుకున్నారు, కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు, జీవన ప్రమాణాలు పెరగలేదు అందుకే రాష్ట్ర ప్రజలు 2023లో పరిస్థితిని అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ప్రజల పక్షాన కాదు పాలకుల పక్షాన నిలబడాలని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని, కానీ మేము ప్రతిరోజు 18 గంటల పాటు ప్రజల కోసమే పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రైతు భరోసా కింద 13,600 కోట్లు జమ చేశాం, నిన్న హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ నుంచి రైతాంగానికి 1.49 కోట్లు 39 వేల ఎకరాల రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమచేశామని తెలిపారు. మొత్తం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. రైతుల సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి సంవత్సరం 70 వేల కోట్లు ఖర్చు చేస్తుందని, ఐదు సంవత్సరాల కాలంలో 3.50 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నామని, ఇది న భూతో న భవిష్యత్తు.. ఇన్ని వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేస్తున్నామని ధైర్యంగా చెప్పడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. కేవలం భూమి ఉన్న రైతులకే కాదు భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. పేదలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ఎవరి అంచనాలకు అందని రీతిలో మొదటి దశలో 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి 11,500 కోట్లు మంజూరు చేసామన్నారు. సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం 40!! డైట్ చార్జీలు 200!! కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. సంక్షేమం, వ్యవసాయం, ఉపాధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకొని వచ్చారని తెలిపారు.

**రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ**

అభివృద్ధి సంక్షేమం కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కష్టపడుతున్నారని అభినందించారు. సబ్ స్టేషను శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. చెన్నపూర్ లో కోటి 40.లక్షలతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్తు ఉప కేంద్రం మరియు మంజూర్ నగర్, ధర్మారావు పేట, నవాబ్ పేటలలో 33/11కె వి ఉప విద్యుత్తు కేంద్రాలు నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతోవినియోగదారుల ఇబ్బందులను తొలగించేందుకు 8 కోట్ల వ్యయంతో విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. రాబోవు 20 సంవత్సరాల వరకు ఒక ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. 2047 అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. 200 యూనిట్లు రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షలపై చిలుకు ఉంటే భూపల్లిలో 50 వేల మందికి ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అన్నారు. గత ఉగాది నుండి జీరో బిల్లు ఇస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల్లో గత ప్రభుత్వం చేసిన 7 వేల కోట్లు పైచిలుకు అప్పుకు మిత్తి చెల్లిస్తున్నామని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధికి దిక్సూచిగా తెలంగాణ రైజింగ్ పేరుతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

**వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియంకావ్య మాట్లాడుతూ**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందు తీసుకెళ్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని పనులను కూడా నెరవేరుస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. వైద్య విద్య రంగాలలో ముందంజలో ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క కార్యక్రమం కాంగ్రెస్ పేదల కోసం, పేదల కలలను నిజం చేయడానికి చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఎలాంటి ఇల్లు నిర్మాణం చెప్పట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల బడుగు, బలహీన వర్గాలు సంతోషంగా ఉన్నారని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమాలు చేపట్టి మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో త కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. భూపాలపల్లికి రైల్వే స్టేషన్ ఉండాలని ప్రయత్నం చేస్తానని తెలిపారు. జవహర్లాల్ నెహ్రూ విద్యాలయం మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**భూపాలపల్లి శాసన సభ్యులుగండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ**

187 గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల్లో సంవత్సరాలుగా సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని సూచించారు. పరశురాంపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ చేయాలని తెలిపారు. 33/11కెవి సబ్ స్టేషన్లు నిర్మాణం వల్ల లో వోల్టేజీ సమస్య తీరిపోతుందని తెలిపారు. విద్యుత్తు సామాన్లు నిల్వ చేసేందుకు స్టోరేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కొరకు 12 మండలాలలో ఏ ఈ కార్యాలయాలు గోరికొత్త పల్లి మండలంలో విద్యుత్తు కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. రోజుకు 18 గంటలు పని చేస్తున్నామని, నిజాయితీ నిష్పక్షపాతంగా పని చేస్తున్నామని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చేసినట్లు తెలిపారు. 200 లోపు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. 5 నుండి 10 లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంచినట్లు తెలిపారు. ఆసుపత్రిల్లో వైద్య సేవలు పెరిగాయని, సిటీ, ఎమ్మారై ఏర్పాటు చేయాలని కోరారు. నెఫ్రాలజీ, ప్లాస్టిక్, సూపర్ స్పెసిలిస్టు వైద్యులను నియమించాలని తెలిపారు. దొడ్డు బియ్యం దళారుల బారి నుండి రక్షి ంచడానికి సన్న బియ్యం 4 లక్షల కోట్లు ఖర్చు చేసి పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. జాబ్ మేళా నిర్వహించి 2700 మందికి ఉపాది అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. స్కిల్ అభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు. గత ప్రభుత్వం కేజీ పీజీ లేదు, రుణమాఫీ చేయలేదని తెలిపారు. రుణమాఫీ చేసింది తమప్రభుత్వం అని తెలిపారు. మోరాంచపల్లి వాగులో మరణించిన వారికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. సింగరేణి గనులు ఏర్పాటు లో భూములు కోల్పోయిన వారికి ఆర్టిజియన్స్ గా నియమించాలని తెలిపారు. పరిశ్రమ లు ఏర్పాటు లో 60 మంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని, వారిని సింగరేణి, కెటిపిపిలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. దుబ్బపల్లి, పరశురాం పల్లి గ్రామాలను ఆర్ అండ్ ఆర్ క్రింద మార్చాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి,ఎన్పి డీసీఎల్ సిఎండి వరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులుగా ఎం డి జాఫర్, పల్లి కృష్ణ ఎన్నిక

భూపాలపల్లి, జూన్ 17, ప్రభాతవార్త

భూపాలపల్లి సిపిఐ 18వ పట్టణ మహాసభలో భూపాలపల్లి పట్టణ కమిటీ ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజకుమార్ తెలిపారు. పట్టణ మహాసభలో భూపాలపల్లి పట్టణ అభివృద్ధి కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధాప్య, వితంతువు మహిమ పింఛన్లు మంజూరు చేయాలనీ కోరారు. సిపిఐ భూపాలపల్లి పట్టణ నూతన కమిటీని 27మంది తో ఎన్నుకున్నట్లు





తెలిపారు.పట్టణ కార్యదర్శిగా సోతుకు ప్రవీణ్ కుమార్ సహాయ కార్యదర్శులుగా ఎండి జాఫర్, పల్లి కృష్ణను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా మోటపలుకుల రమేష్, గురిజపల్లి సుధాకర్ రెడ్డి , రాంచందర్, జి శ్రీనివాస్, క్యాతరాజ్ సతీష్, కోరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్ లతో పాటు కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు రాజకుమార్ తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ సహాయ కార్యదర్శులు ఎండి జాఫర్ కృష్ణలు మాట్లాడుతు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆకతాయి పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవు

నెక్కొండ, జూన్ 17, ప్రభాతవార్త

ఆకతాయి పనులు చేసిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని రైల్వే ఎస్ఐ వెంకటేష్ అన్నారు. మంగళవారం రేల్వే పోలీసులు, నెక్కొండ పోలీసులు కలిసి రైల్వే ట్రాక్ వెంబడి ఉన్న వారు ట్రైన్ వెళ్లే సమయంలో ట్రైన్ పేన రాళ్లు విసరడం లాంటి, ట్రైన్ ట్రాక్ పైన రాళ్లు పెట్టడం లాంటి ఆకతాయి పనులతో భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఇలాంటి పనులు ఎవరైనా పాల్పడితే వెంటనే సమాచారం అందించాలని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని వారు రైల్వే ట్రాక్ సమీపికులకు అవగాహన పరిచారు.






# నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



బల్దియా ద్వారా నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్లో అన్ని విభాగాల అధికారులతో సమావేశమైపారిశుద్ధం, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, డి ఆర్ ఎఫ్ కార్యకలాపాలపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ, వాహనాల స్థితిగతుల పై వారు సమీక్షి ంచగా, బల్దియా పరిధిలో 66 డివిజన్ లు ఉన్నాయని, ప్రతి డివిజన్ కు ఇద్దరు జవాన్లు, 28 నుండి 35 వరకు పారిశుద్ధ్య కార్మికులు, 501 పారిశుద్ధ్య వాహనాలు అందులో ట్రాక్టర్లు, డోజర్స్, హిటాచి మిషన్స్, టిప్పర్స్, స్వీపర్ మిషన్స్, స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు తదితర వాహనాలు ఉన్నాయని, మూడు వైకుంఠ రథాల సేవలు అందిస్తున్నట్లు, 440 టన్నుల చెత్త ప్రతిరోజు సేకరణ జరుగుతుందని, 22 డిఆర్సి కేంద్రాలు, హసన్పర్తి లో ఏబీసీ సెంటర్ నిర్వాహణ, రాంపూర్ డంప్ యార్డ్ నిర్వహణపై సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి తెలుపగా పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలని, ప్రతి గృహం నుండి ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త సేకరణ జరిపి సెకండరీ ట్రాన్స్పర్ స్టేషన్ లకు తరలించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు జరగాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో ప్రతిరోజు మంచినీటి సరఫరా, ఫిల్టర్ బెడ్ల నిర్వహణ, లీకేజీల అరికట్టుట, వర్షాకాలంలో వరద నివారణకు చర్యలపై అధికారులతో సమీక్షి ంచగా, మహానగరంలోని సుమారు 10 లక్షల మందికి 85!! ప్రతిరోజు, 15 శాతం దినం తప్పి దినం మంచినీరు సరఫరా జరుగుతున్నదని, ధర్మసాగర్ లోని ప్రధాన నీటి సోర్స్ ద్వారా ధర్మసాగర్, కాకతీయ యూనివర్సిటీ, దేశాయిపేట్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ల ద్వారా రా వాటర్ ను శుద్ధి చేసి స్వచ్ఛ తాగునీటిని , 125 ఈ ఎస్ ఎల్ ఆర్ ల ద్వారా అందిస్తున్నట్లు, 230 ఎంఎల్డి నీటి సామర్థం ఉండగా ప్రతిరోజు 205 ఎమ్మెల్డి నీటిని వినియోగిస్తున్నట్లు ఇంచార్జ్ ఈ ఎస్ సి శ్రీనివాస్ తెలుపగా, ప్రణాళిక బద్ధంగా ఎప్పటికప్పుడు లీకేజీలను అరికడుతూ, నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షి స్తూ చివరి ఇంటి వరకు నీరందేలా చూడాలని, ఏదైనా కారణాల చేత నీరందరిని ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. వర్షాకాలంలో నగరంలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని, నగరంలోనిప్రధాన నాలాల పూడికతీత పూర్తయిందని, అంతర్గత నాలాలు కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాన్సూన్ రెస్పాన్స్ టీమ్లు, డి ఆర్ ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుంటూ క్రియాశీలంగా పనిచేయాలన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ విభాగం సిబ్బంది పరికరాల గురించి అడిగితెలుసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. సాధారణ నిధులు 15 ఫైనాన్స్ నిధులు, స్టేట్ ఫైనాన్స్ తదితర నిధులతో చేపట్టి పూర్తయిన, కొనసాగుతున్న, పనులపై సమీక్షి ంచి సకాలంలో ఆయా అభివృద్ధి పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు వీధులలో వీధి దీపాలు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం నిర్వహణ, టి జి బి పాస్ కింద భవన నిర్మాణాల , లే అవుట్ల అనుమతులు, ఎల్ఆర్ఎస్ పురోగతి సమీక్షి ంచగా, ఈ సంవత్సరం టి జి బిపాస్ కింద 2527 భవన నిర్మాణాల అనుమతులు మంజూరు, ఎల్ ఆర్ ఎస్ క్రింద లక్ష దరఖాస్తులు రాగా అందులో 31,262 ఫీజు చెల్లించగా వారి ప్లాట్ల క్రమబద్ధీకరణ ద్వారా దాదాపు 134 కోట్ల ఆదాయం సమకూరిందని ఇన్చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ తెలుపగా, ప్రభుత్వం 30 జూన్ 2025 వరకు పొడిగించినందున నగర ప్రజలు సద్వినియోగం చేసుకొనేలా చూడాలన్నారు. హార్టికల్చర్ విభాగం ద్వారా నర్సరీల నిర్వహణ, అమృత్ 2.0, వన మహోత్సవం తదితర అంశాలపై సమీక్షి ంచగా, 13 నర్సరీలు నిర్వహిస్తున్నామని, అమృత్ 2.0, లో భాగంగా నగరంలోని మూడు చెరువుల గట్లపై మొక్కలు నాటుతున్నట్లు హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్ తెలుపగా బల్దియా పరిధిలోమన మహోత్సవంలో 15 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు సిద్ధం చేయాలని మేయర్, కమిషనర్ ఆదేశించారు. అనంతరం సఫాయి మిత్రా కార్మికుల ఆరోగ్య రక్షణలో భాగంగా నమస్తే కార్యక్రమం క్రింద 37 మంది సఫాయి మిత్ర కార్మికులకు, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లకు పి పి ఈ పిట్లను కిట్లను మేయర్, కమిషనర్లు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోన, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ శివ లింగం, హార్టికల్చర్ ఆఫీసర్లు రమేష్, లక్ష్మారెడ్డి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిఎఫ్ శంకర్ లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల మరమత్తులో జాప్యాన్ని నివారించండి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



వాహనాల మరమత్తులో జాప్యాన్ని నివారించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి బాలసముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను మంగళవారం క్షేత్ర స్థాయి లో పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ లో ఎన్ని వాహనాలు మరమత్తులకు గురి అయి ఉన్నాయి? ఎన్ని వాహనాలకు ఏ ఏజెన్సీ తో ఒప్పందం కుదుర్చుకున్నారు? వాహనాలు మరమ్మతులకు గురి అయితే అలక్ష్యము వహించకుండా వెంటనే మరమత్తులు చేపట్టాలని వాటికి సంబంధించిన అప్రూవల్ వెంటనే ఇవ్వడం జరుగుతుందని ,స్క్రాప్ కు టెండర్ పిలవాలని వాహనాలకు సంబంధించిన స్క్రాప్ ను వెంటనే డిస్పోస్ చేయాలని కొత్త గా ఎన్ని వాహనాలు కొనుగోలు చేయనున్నారు? మొత్తం ఎన్ని డస్ట్ బిన్లు కొనుగోలు చేస్తున్నారు? ఏజెన్సీ ఎవరు? ఇందులో ఎందుకు జాప్యం జరుగుతుంది ? ఇక్కడ పనులు చేసే రోజువారి సిబ్బంది సంబంధించిన ఏజెన్సీ ఎవరు? ఏజెన్సీ కి అందజేసే రిపేరింగ్ బ్యాలెన్స్ అమౌంట్ ఉంటే సిబ్బందికి వేతనాలు చెల్లించి మిగతా అమౌంట్ వారికి అందజేయాలని పెద్ద వాహనాలకు మరమ్మతులకు గురైతే వెంటనే పనులు ప్రారంభించి అప్రూవల్ కోసం ఫైల్ పంపించాలని పారిశుద్ధ్య పనులకు సంబంధించి తరలింపు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వాహనాల మరమ్మతులు వెంటనే పూర్తి చేసి అందించాలని అన్నారు. సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ మహేందర్ డి ఈ లు రాజ్ కుమార్ శివానంద్ ఏఈలు ఫణి సంతోష్ కుమార్ సానిటరీ సూపర్వైజర్ నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోట ల పై దరఖాస్తు

భీమిదేవరపల్లి జూన్ 17 (ప్రభాతవార్త):

ఉపాధి హామీ పథకం కింద పండ్లతోట పెంపకం పై రైతుల దరఖాస్తుకు ఎంపీడీవో వీరేశం ఆహ్వానించారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం మండల పరిధిలోని రైతులు 20 25 26 సంవత్సరంలో మామిడి, బత్తాయి, నిమ్మ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్ ,మునగ, పండ్లతోట పెంపకంపై గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండల పరిధి రైతులు దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు చేసుకునే రైతులు పట్టా పాస్ బుక్ , బ్యాంక్ అకౌంట్, జాబ్ కార్డ్, ఆధార్ కార్డు, గ్రామపంచాయతీ తీర్మానంతో ప్రతులను జత చేసి దరఖాస్తులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేయవలెనని తెలిపారు.

## ఎంసిఆర్‌సిని సందర్శించిన పూణే విద్యార్థులు

భీమదేవరపల్లి జూన్ 17 (ప్రభాతవార్త):



దేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఎం సి ఆర్ సి ని పూణే కోపరేటివ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు సందర్శించారు. మంగళవారం రోజున వైకుంఠ భరత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోపరేటివ్ మేనేజ్మెంట్ పూణే ఎం భగవతి ప్రోగ్రాం డైరెక్టర్ సప్నల్ కాంబ్లే ఆధ్వర్యంలో58 వ పి జి డి సి బి ఎం కోర్స్ 17 మంది విద్యార్థులు కోర్స్ లోని భాగంగాఎం సి ఆర్ సి సంఘం సభ్యులైన రైతులకు అందిస్తున్న సేవలు పై అవగాహన సంఘ కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీడ్ ప్లాంట్, ఫార్టిఫైడ్ రైస్ మిల్, మార్కెటింగ్ కాంప్లెక్స్, సంఘం నిర్వహణ, సంఘం ప్రధాన కార్యాలయం, తో పాటు ముల్కనూర్ మహిళా డైరీ ని సందర్శించారు. సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అమ్మ కావాలి.. అమ్మను ఇప్పించండి వేడుకుంటున్న మృతురాలి

**ముగ్గురి ఆడపిల్లలు**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



ఎల్కతుర్తి మండలంలోని దామేర గ్రామంలో ఇటీవల మృతి చెందిన సాతూరి స్వప్న 35 సంవ వివరాలకు వెళితే సాతూరి స్వప్న 35ఏండ్లు కాగా సోమవారం రోజున మృతి చెందిన విషయాన్ని తెలుసుకోగా మంగళవారం రోజున పాఠశాలకు సంబంధించిన విద్యార్థిని స్నేహితులు యజమాన్యం. తండోపతండాలుగా వచ్చి మృతురాలి కుమార్తెను చూసి దుఃఖ సముద్రంలో మునిగారు వివరాలకు వెళితే స్వప్న 35 సంవత్సరాలు ఆమె యొక్క ముగ్గురు కుమార్తెలను చూసుకుంటూ ఉండగా ఈమధ్య స్వప్న ఆరోగ్య పరిస్థితిలో బాగా లేనందున పలు హాస్పిటల్ చేర్పించినప్పటికీ ఆరోగ్య పరిస్థితి బాగాలేనందున ఆమె రక్తహీనత నిర్ధారించడం నిర్ధన జరిగిందని అన్నారు ముగ్గురు ఆడపిల్లలు చదివించడం ఆర్థిక స్తోమత లేనందున మంచి మనసుతో దాతలు ముందుకు రావాలని గ్రామస్తులు తెలిపారు.

## ముల్కనూరులో డ్రంక్ అండ్ డ్రైవ్

భీమదేవరపల్లి జూన్ 17 (ప్రభాతవార్త):

ముల్కనూర్ ప్రధాన రహదారిపై స్థానికఎస్సై సాయిబాబు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. మంగళవారం రోజున ముల్కనూర్ బస్టాండ్, భీమదేవరపల్లి క్రాస్ వద్ద హనుమకొండ నుండి సిద్దిపేట్ కి వెళ్లే ప్రధాన రహదారి వద్ద పలు వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ స్థానిక ఎస్సై చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు మద్యం మత్తులో వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ రూల్స్ పట్టించి రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కోడూరు శివకుమార్ ఆర్థికసాయం అందచేత

బచ్చన్నపేట, జూన్ 17 ప్రభాతవార్త :



అంత్యక్రియలకు కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించారు. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కుందారపు శ్రీకాంత్(40) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ వెంటనే వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను రూ.5ఆర్థిక సాయం అందించారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందిస్తున్న శివకుమార్ గౌడ్‌ను గ్రామస్తులు కొనియాడారు. కార్యక్రమంలో కుందారపు గోపాల్, ఏనుగుల రమేష్, కుందారపు దశరథ, కుందారపు లక్ష్మీనారాయణ, ఉప్పరి యాదగిరి, కుందారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర జలశక్తి అభియాన్‌బృందం పరిశీలన

బచ్చన్నపేట, జూన్ 17 ప్రభాతవార్త :



కేంద్ర జలశక్తి అభియాన్ వనుల్లో భాగంగా శాస్త్రవేత్త వాంసీటగిరి, వాటర్‌షెడ్ ప్రోగ్రాం అధికారి వీరన్న కొడవటూరు గ్రామంలో సోక్‌పిట్‌లు, వాటర్ రీఛార్జ్ నిర్మాణాలను సందర్శించారు. పర్యటనలో ఎంపీడీఓ మల్లికార్జున్, ఏపీఓ కృష్ణ, టీఏ స్వామి, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బచ్చన్నపేట, జూన్ 17 ప్రభాతవార్త :

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరును పట్టుకున్నట్లు ఎస్సై హమీద్ తెలిపారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని సదాశివపేట వాగు నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా చింతల్ అరుణ్‌కు సంబంధించిన ట్రాక్టర్ అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలతోపాటు చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం

నర్మెట, జూన్ 17 ప్రభాతవార్త :

నర్మెట మండలం ఇప్పలగడ్డకు చెందిన శ్రావణికి మంగళవారం ఉదయం పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించగా స్పందించిన భక్తులపేట 108సిబ్బంది శ్రావణిని జనగామకు తరలిస్తుండగా మార్గమధ్యంలో సిబ్బంది ఈఎంటి భాస్కర్ చొరవతో సాధారణ ప్రసవంలో ఆడబిడ్డకు జన్మనిచ్చిందన్నారు. అనంతరం మెరుగైన వైద్యసేవల నిమిత్తం తల్లిబిడ్డలను జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా పైలట్‌సురేష్; ఈఎంటి భాస్కర్లను కుటుంబ సభ్యులతోపాటు పలువురు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి..

నర్మెట, జూన్ 17 ప్రభాతవార్త :

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని రెండేళ్ల నిండిన చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అన్నారు. అంగన్వాడీ వన్ సెంటర్లో మంగళవారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసాల కార్యక్రమంలో మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి పిల్లలను అంగన్వాడ బాట పట్టించాలని శుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించా లన్నారు. ఆటపాటలతో నేర్పించే విద్య వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం వేణు, డబ్ల్యూటీఎస్ రజిత కుమారి, స్రుజన, శోభాదేవి, స్వరూపారాణి, విజయలక్ష్మీ, ఏడబ్ల్యూహెచ్ రాజమణి పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యం

రఘునాథపల్లి, జూన్ 17 ప్రభాతవార్త :

రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. మంగళవారం కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్న రైతులను ఆదుకోవాలని దృక్పథంతో రైతు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, జిల్లా యూత్ అధ్యక్షులు బోనాసి క్రాంతి, తోటకూర రమేష్, భాష్మియా, బంధ కుమార్, సిద్దేశ్, గాదె మహేందర్ రెడ్డి, గొరిగరవి, కావటి భాస్కర్, తాటికొండ వెంకటేష్ యాదవ్, లోనే శ్రవణ్, గద్దమీది కిరణ్ గౌడ్, వడ్లకొండ శివప్రసాద్ పాల్గొన్నారు.

## పెట్రోల్‌బంక్ నిర్మాణ స్థలం పరిశీలించిన కలెక్టర్



రఘునాథపల్లి, జూన్ 17 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఖిలాషాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్య, స్వయంకృషి దివ్యాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్‌బంక్ నిర్మాణ స్థలాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత, తహసిల్దార్ మోహన్, డిపిఎం రాజేంద్రప్రసాద్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 12గుంటల స్థలంలో పెట్రోల్ బంకు నిర్మాణం కొరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) నుండి అనుమతి లభించిందని, సుమారు 70లక్షలతో నిర్మించనున్న ఈ పెట్రోల్ బంక్ నిర్మాణంతో మహిళా సమాఖ్య అభివృద్ధి పథంలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని మూడు నెలల్లో పూర్తి చేయాలని 10రోజుల్లో బీసీ హాస్టల్ భూమిని ను డిఆర్డిఓ జనగామ పేరుమీద బదిలీ చేయాలని, రెండు నెలల్లో బంకు పూర్తి చేయడానికి మరియు ప్రారంభించడానికి సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సారయ్య సీసీలు యం. జంపయ్య సీఆర్పీలు రేణుక, లలిత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులందరూ క్రీడల్లో పాల్గొనాలి

జనగామ కల్చరల్, జూన్ 17 ప్రభాతవార్త :

ఈనెల 26న ఒలంపిక్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఆహ్వానం పలికిందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ ఒలంపిక్ క్రీడలు ఉదయం 6గంటల నుండి ఉదయం 9గంటల వరకు జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో ఉన్న మినీ స్టేడియంలో నిర్వహించబడతాయని, వీటితోపాటు ఇతర కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయన్నారు. 18వ తేదీ ఉదయం 6గంటలకు 100మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెం నిర్వహించబడుతుందని, అదేవిధంగా 19వ తేదీన షార్ట్‌పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్ క్రీడలు, 20వ తేదీన చెస్, క్యారమ్స్ ప్రత్యేకంగా దివ్యాంగ మహిళలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జనగామ వారి సహకారంతో "యోగా" కార్యక్రమం ఉంటుందని, 23వ తేదీన "శ్రీ కే రన్" నెహ్రూ పార్కు నుండి కలెక్టర్ కార్యాలయం (ఐడిఓసి) వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు.

## అంధుల ఆశ్రమపాఠశాలలో చేరికకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, జూన్ 17 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా మల్కాపూర్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభ మయ్యాయని, సంబంధిత కోర్సులలో చేరే అంధులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్.భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, అలాగే 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో బోధన అందించ పడుతుందని తెలిపారు. పాఠశాలలో చేరే విద్యార్థులకు విద్యతో పాటు భోజన వసతి ఉంటుందన్నారు. అంతేగాక విద్యుత్‌తో పాటు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణతో పాటు వివిధ కళల్లో శిక్షణ అందించబడుతుందన్నారు.

ఈ పాఠశాలల్లో చేరుటకు 6నుండి 14సంవత్సరంల మధ్య వయసు కలిగి ఉండాలని జిల్లా మెడికల్ బోర్డుచే జారీ చేయబడిన సదరం సర్టిఫికెట్ (40శాతం నుండి 100అంధత్వం) కలిగిన బాల బాలికలు అర్హులుగా పేర్కొన్నారు. అంధ బాలబాలికలను వారి తల్లిదండ్రులే కాకుండా సంరక్షకులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు అర్హత కలిగిన అంధులను పాఠశాలలో చేర్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్లకు 9440550345, 9701190124, 9700457939, 9440338424 వాట్సాప్ ద్వారా సదరం, ఆధార్ కార్డు, యూడిఐడి కార్డు కాంటాక్ట్ నెంబర్స్ పంపవలసిందిగా కోరారు.

# జనగామ వార్త

## పక్కాగా భూగర్భ జలాల నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



జనగామ టౌన్, జూన్ 17 ప్రభాతవార్త :

భూగర్భ జలవనరుల పరిరక్షణలో జనగామ జిల్లా ముందంజలో ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. భూగర్భ జలాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వ్యవసాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, వివిధ శాఖల అధికారులతో భూగర్భ జలవనరులశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సమావేశం మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాలను పెంచడానికి అలాగే పరిరక్షణకు వివిధ శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా చర్యలను చేపట్టడంవల్ల జిల్లాలో గణనీయంగా మార్పు వచ్చిందన్నారు. భూగర్భ జలాల స్థాయిలను వివిధ శాఖల అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. ప్రజలకు భూగర్భ జలాల ప్రాముఖ్యతను వివరించి, వాటిని పరిరక్షించాల్సిన ఆవశ్యకతను తెలియజేసి రానున్న వర్షాకాల నేపథ్యంలో వర్షపునీరు వృధాగా పోకుండా భూమిలోకి ఇంకేలా చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా భూగర్భ జలవనరులశాఖ అధికారి అశోక్, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, ఇరిగేషన్ ఈఈ జిల్లా ఉద్యానశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళాశక్తి భవన నిర్మాణ స్థలం పరిశీలించిన కలెక్టర్



జనగామ రూరల్, జూన్ 17 ప్రభాతవార్త :

జనగామ మండలంలోని పెంబర్తి గ్రామ సమీపంలో 106 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ స్థలములో రూ.5కోట్లతో నిర్మించనున్న మహిళా శక్తి భవనంకు అనువైన స్థలాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావులతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థలాన్ని చదును చేస్తున్నామని, బోర్‌వేయడం జరిగిందని, విద్యుత్‌కనెక్షన్ కూడా ఇవ్వడం జరుగుతున్నదని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత, పంచాయతీరాజ్ ఈ.ఈ. శ్రీనివాసరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపిక

బచ్చన్నపేట, జూన్ 17 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు ఎంఈవో వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగవ తరగతిలో ప్రవేశాల నిమిత్తం ఎంపిక పోటీలు బుధవారం రోజు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడతాయని, మండలంలో మూడవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు. వివిధ పాఠశాలల నుండి ఇద్దరు విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకుని ఉన్నారని, వారికి రేపు పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు.

# పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త*

పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ లబ్ధిదారులకు, కమిటీ సభ్యులకు, మేస్త్రీలకు అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్ సత్యశారద దేవి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు, కమిటీ



సభ్యులకు, మేస్త్రీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నేటికి 3176 ఇండ్లకు మంజూరు పత్రాలు ఇచ్చామని తెలిపారు. మరో 3000 ఇండ్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి మొరం(మట్టి) సమస్య లేకుండా లబ్ధిదారులు తహసీల్దార్‌కు దరఖాస్తు పెట్టి అనుమతి తీసుకొని మొరం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మేస్త్రీలకు అధిక మొత్తంలో ఉపాధి దొరకుతుందని, వారు కూడా లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేయకుండా లబ్ధిదారులకు, ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ వెంట వెంటనే విడతల వారిగా బిల్లులు మంజూరు అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సంపేట వార్త

## సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

*నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త*



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదిలలో వరంగల్‌లో జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు జరుగబోతున్నాయని ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పిలుపునిచ్చారు. కెవిపిఎస్ నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సామాజిక శిక్షణ తరగతుల కరపత్రాలు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిందని 27 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ నేపథ్యంలో కేవిపిఎస్ సామాజిక చైతన్య శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దార మహేందర్, గణేష్, నర్సిహారాములు, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపిని కలిసిన స్వచ్ఛంద సంస్థల బాధ్యులు

*నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త*



పట్టణంలోని ఏసిపి కార్యాలయంలో నూతనంగా ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన ఏసిపి పున్నం రవీందర్‌రెడ్డిని స్థానిక స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ స్థానిక స్వచ్ఛంద సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. నేటి యువత డ్రగ్స్ మహమ్మారి భారిన పడకుండా, మహిళలు, ఆడపిల్లలు అక్రమ రవాణా భారిన పడకుండా నిరంతర ప్రజా చైతన్యక్రమాలు స్వచ్ఛంద సంస్థలు రూపొందించి నిర్వహంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షులు ప్రతిభ సంస్థ నిర్వాహకులు, స్వయం కృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, స్వచ్ఛంద వాలంటీర్స్ కాసుల వెంకటాచారి, మొగిళిచర్ల రాము, గన్‌మెన్ రమేష్, సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలపై పొన్నంతో చర్చించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త*



నర్సంపేట నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించిన సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు అభివృద్ధి పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక, రైతు భరోసా వంటి పథకాల అమలుపై చర్చించారు.

## అంబేద్కర్‌నగర్ గరీబ్‌బస్తీలకు ఇందిరమ్మ ఇల్లు అమలు చేస్తాం



**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి**

*నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త*

అంబేద్కర్ నగర్ గరీబ్‌బస్తీలకు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణంలో జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి ఆధ్వర్యంలో ఎంఎస్‌పి, డీబీడీపీఎస్ ఆద్వర్యంలో 150మందికి పైగా గుడిసె వాసులతో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అర్హులైన వారికి ఇందిరమ్మ గృహాలు తప్పక అందుతాయని, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్, అందె రవి, బోయిన నారాయణ, జలగం రమేష్, మునిగ యాకుబ్, దామెర సుధాకర్, బాబు, రాజుయాదవ్, రాజ్‌కుమార్, రామోజి, వీరేశం, నరేష్, ఉప్పన్న, యాకయ్య, సమ్మక్క, సరోజన, సారమ్మ, మమత, సుమలత, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

*నల్లబెల్లి, జూన్ 17, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో సిఆర్‌పి విజయ్‌కి ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో కార్పొరేట్ విద్య పేరుతో అధిక ఫీజులు వసూతు చేస్తూ సామాన్య మానువుల నడ్డి విరుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లోని అధిక ఫీజులను నియంత్రించడంతో పాటు ప్రభుత్వ పాటశాలల్లో మౌళిక వసతులును కల్పించి ఆ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. 2005 విద్యా హక్కు చట్టంలో భాగంగా ప్రైవేటు పాఠశాలల్లో ఆ చట్టాన్ని రాష్ట్ర విద్యాశాఖ అమలు పరచాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మాదిరిగానే ప్రైవేటు పాటశాలల్లో ఉచిత విద్యను అందించాలని ఆయన తెలిపారు. అధిక ఫీజులు వసూలు చేసే పాటశాల యాజమాన్యాలపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఏఐఎఫ్‌డిడబ్ల్యూ నల్లబెల్లి మండల మహిళా కార్యదర్శి మార్త సుదా తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి ఇష్టంతో చదివితో ఉత్తమ ఫలితాలు

*దుగ్గొండి, జూన్ 17, ప్రభాతవార్త*



ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాళిదాస్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం హైస్కూల్ విద్యార్తిని చవ్వాని మిన్ను పదో తరగతి వార్షిక పరీక్షల్లో 527 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచారు. మంగళవారం విద్యార్థిని బోకే శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. డ్యాగం శివాజి విద్యార్థినికి 2500 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. సర్కారు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలను కాపాడాలన్నారు. నాణ్యమైన విద్య డిజిటల్ తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మధ్యాహ్న భోజనం రవాణా సౌకర్యం, ఉపకార వేతనం, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మన్నెం బాబు, గ్రామస్తులు గోగుల ప్రకాష్‌రెడ్డి, ముద్రబోయిన రమేష్, మేరుగు కట్టమల్లు, బండారి ప్రకాష్, బూసాని యాకాంబ్రం, పాలడుగుల కుమారస్వామి, పెంచాల సతీష్, పొన్నాల మైపాల్, ఇటుకాల ప్రశాంత్, వంగ ప్రకాష్, జనగాం మహేష్, గొర్రె నవీన్, కుక్కముడి చిరంజీవి, అందె శివాజి, కర్ణాకర్, కశివోజుల పవన్, రాదారపు సంతోష్, చెవ్వాని చరణ్, కొత్తపెల్లి ప్రణయ్‌దీప్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం మానవ విజ్ఞానానికి సోపానం

*నల్లబెల్లి, జూన్ 17, ప్రభాతవార్త*

అనునిత్యం పుస్తక పఠనం చేస్తే అభిమానానికి సోపానంగా మారుతుందని మండలంలోని ఎంపీ యుపిఎస్ అరవయ్యపల్లి ప్రధానోపాధ్యాయులు వి.కిషన్ పేర్కొన్నారు. మండలంలోని పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయు అన్న మహేందర్ తండ్రి కీ.శే.కొమురయ్య జ్ఞాపకారనం పాఠశాల విద్యార్థులకు 2000 రూపాయల విలువ గల నోటు పుస్తకాలను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు కిషన్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అనే పెద్దల మాటకు అనుగుణంగా చాలా మంది దాతలు ఆయా కార్యక్రమాలు ఎంచుకొని ప్రజలకు సేవ చేస్తున్నారని అందులో భాగంగానే మన పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందించాలని ఆకాంక్షతో అన్న మహేందర్ అనే ఉపాధ్యాయుడు విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం పుస్తకాల దాతైన అన్న మహేందర్‌ను ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు. ఉపాధ్యాయులు సతీష్, సుకన్న, మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, జూన్17, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మదుకర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటి సీఎంకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల స్వంత ఇంటి కలను నెరవేర్చాలని, పెర్క్‌పై ఇన్‌కంటాక్స్ రద్దు చేయాలని, సింగరేణిలో మారుపేర్ల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. భూపాలపల్లి ఏరియా ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్, స్పెషల్ డాక్టర్‌లను నియమించాలని, కార్పోరేట్ మెడికల్



బోర్డుతో సంబందం లేకుండా ఆయా ఏరియా ఆసుపత్రులలో అన్‌ఫిట్ చేయాలని కోరారు. సింగరేణి స్కూల్ కోసం భవనం నిర్మాణం చేయాలని, సిబిఎస్ఈ సెలబస్‌ను ప్రవేశపెట్టాలని, భూపాలపల్లి ఏరియాలో నూతన గనులను చేపట్టాలని, రిటైర్డ్ కార్మికులకు బెనిఫిట్స్‌ను త్వరితగతిన చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి ఆద్వర్యంలో బొగ్గు ఆధారిత పరిశ్రమల స్థాపనకు చర్యలు చేపట్టాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్యం అందించాలని కోరారు. భూపాలపల్లి ఏరియాలో కొంత మంది అధికారులు ఏళ్ల తరబడి ఉన్నందున ఉద్యోగులను వేదింపులకు గురి చేస్తున్నారని, వారిని ఇతర ఏరియాలకు బదిలీ చేయాలని బేతెల్లి మధుకర్‌రెడ్డి మంత్రికి వివరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాద్యక్షులు రఘుపతిరెడ్డి, జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్, డిప్యూటి జనరల్ సెక్రటరీ రత్నం సమ్మిరెడ్డి, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్, బొద్దు అశోక్, బ్రాంచీ కార్యదర్శులు కుడుదుల శంకర్,రవికిరణ్,అలీం, అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీలు కుడుదుల రాయమల్లు, ఫిట్ సెక్రటరీలు సోతుకు సమ్మయ్య, గట్టురాజు, సంఘం శ్రీనివాస్, కుమారస్వామి, సంపత్, మొహబూబ్‌బీ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## అవార్డుల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి, జూన్17, ప్రభాతవార్త



పూలే, అంబేద్కర్, సేవారత్న అవార్డుల కోసం ఆసక్తి కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలని బహుజన సాహితి అకాడమి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం, సేవారత్న, సాహితిరత్న, ఉత్తమ సర్పంచ్, విద్యారత్న, ఉమెన్ లీడర్‌షిప్ అవార్డుల కోసం అకాడమి ధరఖాస్తులు కోరటం జరుగుతుందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 5న తిరుపతిలో నిర్వహించే 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో సౌత్ ఇండియాలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు, పుదిచ్చేరి రాష్ట్రాలకు చెందిన సుమారు 600 మంది ప్రతినిధులు హాజరు అవుతారని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఎంపికైన వారికి అవార్డులను ప్రధానం చేయటం జరుగుతుందని, ధరఖాస్తులను అవార్డుల కమిటీ మెంబర్ వంగ కుమారస్వామి 9866873032 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## భూపాలపల్లి ఏరియాను సందర్శించిన డైరెక్టర్

భూపాలపల్లి, జూన్17, ప్రభాతవార్త



సింగరేణి డైరెక్టర్ (పా)గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన గౌతం పొట్రు మంగళవారం భూపాలపల్లి ఏరియాను సందర్శించారు. మొదటి సారిగా భూపాలపల్లి ఏరియాకు వచ్చిన సందర్భంగా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి స్వాగతం పలికి పూల మొక్కను అందజేశారు. అనంతరం భూపాలపల్లి ఏరియా స్థితిగతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం కవీంద్ర, ఏజీఎం జోతి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్, సెక్యూరిటి ఆఫీసర్ మురళీమోహన్, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తొలగించేందుకు కుట్ర మాకు న్యాయం చేయండి

భూపాలపల్లి, జూన్17, ప్రభాతవార్త

గత కొంత కాలంగా సింగరేణిలో ప్రవేట్ సెక్యూరిటి గార్డులుగా పనిచేస్తున్న మమ్మల్ని తొలగించుటకు కుట్ర జరుగుతున్నందున మాకు న్యాయం చేయాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావును వినతి పత్రం అందజేశారు. కరోనా సమయంలో సైతం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి విధులను నిర్వహించిన మమ్మల్ని కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ తొలగించుటకు కుట్ర చేస్తున్నారని ప్రవేట్ సెక్యూరిటి గార్డులు ఆరోపించారు. గత 10 ఏళ్లుగా పనిచేస్తున్న 47 మంది సెక్యూరిటి గార్డులను కొత్తగా టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ అవకాశం కల్పించకుండా కొత్త వారికి అవకాశం కల్పించుటకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇదే వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న మమ్మల్ని తొలగిస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయని, ఈ విషయంలో మాకు సహకారం అందించాలని కోరారు. ఈవిషయంలో స్పందించిన ఎంఎల్ఎ న్యాయం జరిగే విధంగా సింగరేణి అధికారులతో మాట్లాడి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.



## భవిత సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు మరియు విలీన విద్య, బాలిక విద్య కార్యక్రమము భవిత కేంద్రం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కృష్ణ కాలనీలో ప్రధానోపాధ్యాయులు రమ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ సామాజ సమీకరణ సమన్వయకర్త సమ్మిళిత విద్య సమన్వయకర్త సామల రమేష్ , భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయులు లక్ష్మీ ్మ ప్రసన్న హాజరై, కార్యక్రమం ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దివ్యంగులకు విద్యాశాఖ అంధిస్తున్న సేవలను మరియు భవిత సెంటర్ గురించి బాలిక విద్యా గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగురాలైన అమ్మాయికి మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. దివ్యాంగులైన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పుస్తకాలు మరియు యూనిఫామ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేయడం జరిగింది. చైల్డ్ లైన్ వారి ద్వారా బాలికల గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్ స్వప్న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ , రజిత, కంకల రాజయ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సదుపాయాలు కల్పించాలి

భూపాలపల్లి రూరల్, జూన్ 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామ సెకండరీ పాఠశాల విజిట్ చేసిన తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షుడు రవి పటేల్ కొంపెల్లి గవర్నమెంట్ స్కూల్ కి వెళ్లి అక్కడి పరిసరాలు, మధ్యాహ్న భోజనం ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క అవసరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఉపాధ్యాయులు వంటశాల సంబంధించిన సమస్య ఉందని మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఎంఈఓ డిఈ ఓ గారి దృష్టికి తీసుకెళ్తానని రవి పటేల్ చెప్పారు. పాఠశాలను అన్ని సదుపాయాలు ఉన్నాయి కావున గ్రామ ప్రజలు ప్రైవేట్ స్కూల్స్ కి పంపించకుండా గవర్నమెంట్ స్కూల్ కి పిల్లల్ని పంపించాలని మంచి విద్య భోజనం బట్టలు పుస్తకాలు ఉచితంగా గవర్నమెంట్ ఇస్తుంది కనుక అధిక ఫీజులు కట్టి ప్రైవేట్ పాఠశాలలకు పంపించి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దు అని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొంపల్లి మల్లన్న టీం గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీపతి భద్రయ్య , సలీం పాషా, జిల్లా నాయకుడు నారెడ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి డైరెక్టర్‌ను కలసిన నాయకులు

భూపాలపల్లి, జూన్17, ప్రభాతవార్త



సింగరేణి డైరెక్టర్ (ఫా)గా నూతనంగా నియామకం అయిన గౌతం పొట్రును భూపాలపల్లి ఏరియాకు చెందిన బీసీ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైజన్ ఆఫీసర్ బాలరాజు, వైస్ ప్రసిడెంట్ మురళీమోహన్, బ్రాంచీ సెక్రటరీ నవీన్‌కుమార్, సెక్రటరీ రాజేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ విద్యాసాగర్, ట్రెజరర్ రాణాప్రతాప్, కార్యవర్గ సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, జూన్17, ప్రభాతవార్త

ఆపరేటర్లకు భారంగా మారిన పోల్‌టాక్స్ విధానంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని తెలంగాణ కేబుల్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అద్యక్షుడు పాల్వంచ కోటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి పంక్షన్‌హాల్‌లో కేబుల్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అద్యక్షుడు కోటేశ్వర్‌రావు ఆద్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇండిపెండెంట్ కేబుల్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అద్యక్షుడు వేశాల రమేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్లు ఎదుర్కోంటున్న సమస్యలపై చర్చించారు. పోల్‌టాక్స్ విధానంను వెంటనే రద్దు చేయాలని, కేబుల్ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఆపరేటర్లపై ఉందన్నారు. డాక్టర్ వైఎస్ హయాంలో కేబుల్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం జరిగిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ హామీలు అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణలో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రేస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం పంక్షన్‌హాల్ నుండి జయశంకర్ విగ్రహం గుండా ర్యాలీ చేపట్టిన ఆపరేటర్లు డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలసి వినతి పత్రం అందజేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను జారీ చేయడం జరిగిందని గ్రౌండింగ్ అయిన లబ్ధిదారులకు వెంటనే ముగ్గుపోసి పనులు ప్రారంభించాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదరులకు ఇప్పటికే ప్రొసిడింగ్ కాపీలను జారీ చేశామన్నారు. పట్టణ ప్రాంతాల్లోని ప్రత్యేక అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్‌లు వేగంగా రౌండింగ్ చేసి నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక బృందాలలో సభ్యురాలిగా ఉన్న వారి ఆర్థికస్థోమతను బట్టి బ్యాంకు లింకేజిల ద్వారా నిర్మాణం కోసం రుణాలు మంజూరు చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అనంతరం స్పోర్ట్స్ స్కూల్ ఆఫ్ తెలంగాణలో ప్రవేశాలకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్‌డివో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిపిఓ హరిప్రసాద్, హౌసింగ్ పిడి రాజయ్య, జిల్లా స్పోర్ట్స్ అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





# సీనియర్ న్యాయవాది సతీమణి మృతి

మహబూబాబాద్ టౌన్,జూన్17,ప్రభాతవార్త: మహబూబాబాద్ సీనియర్ న్యాయవాది కీర్తిశేషులు కొండసాయిరెడ్డి సతీమణి కొండ సుశీలమ్మ(85) మంగళవారం నల్గొండ జిల్లాలో పెద్ద కుమార్తె ఇంటి వద్ద తుదిశ్వాస విడిచారు. టిపిస్ సిపిఎస్‌సిఈయు రాష్ట్ర కార్యదర్శి ముబీన్ అహ్మద్, మున్సిపల్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సింగు రమేష్‌లు చరవాణి ద్వారా సానుభూతి వ్యక్తం చేశారు. సానుభూతి వ్యక్తపరిచిన వారిలో గుడిబోయిన మాధవ్‌విష్ణు, యాకుబ్, ప్రకాష్‌రావు, శ్రీనివాస్, రమేష్, హరి తదితరులు ఉన్నారు.



# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దిన్**

మరిపెడ,జూన్17,ప్రభాతవార్త: అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చయడం జరుగుతుందని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దిన్ అన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు 3,4వార్డుల్లో లబ్దిదారులకు పట్టణ అధ్యక్షులు తాజుద్దిన్ ఆధ్వర్యంలో ఇండ్ల మంజూరు పత్రాలను అందించి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, గత పాలకుల హయాంలో పేదలకు సముచిత స్థానం లభించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. దశల వారీగా అర్హులందరికి ప్రభుత్వ నిబందనల మేరకు ఇండ్లు అందిస్తామన్నారు. ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతున్న సిఎం రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వ రామచంద్రునాయక్‌కు రానున్న రోజుల్లో ప్రజలు అండగా ఉండాలన్నారు. గుండగాని వెంకన్నగౌడ్, లింగయ్య, యాకుబ్, పాషా, రామగిరి సత్యనారాయణ, రవి, సర్వర్, సాయి, అక్బర్, రవి, హౌసింగ్ ఏఈ ఉష, కీర్తి, వార్డు ఆఫీసర్‌లు రాములు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పూడిక మట్టితో వ్యవసాయ సాగుకు ఎంతో మేలు

**-పూడిక మట్టి వాడకం వల్ల రసాయనిక ఎరువులను తగ్గించవచ్చు**

**-జిల్లా ఉద్యాన, పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్17,ప్రభాతవార్త: చెరువు, నదులు, జలమయమైన ప్రాంతాల్లోని పూడిక మట్టి వ్యవసాయ సాగుకు ఎంతో మేలు చేకూర్చుతుందని మహబూబాబాద్ జిల్లా ఉద్యాన, పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ పూడికమట్టిలో నత్రజని, భాస్వరం, పోటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని ఇవి మొక్కల పెరుగుదలకు సహాయపడుతుందని దిగుబడిని పెంచుతుందన్నారు. పూడికమట్టిలో ఉండే సేంద్రియ పదార్థం నేల యొక్క సారవంతాన్ని పెంచుతుందని, మట్టి నిల్వ చేయడానికి సహాయపడుతూ మొక్కలకు అవసరమైన తేమను అందిస్తుంది. వీటిలో పోషకాలు ఉండడం వలన రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. చెరువుల నుండి మట్టిని తొలగించడం ద్వారా నీటి సామర్థ్యం పెరుగుతుందని, సూక్ష్మపోషకాలు చీడపీడల బారి నుండి మొక్కను కాపాడుతాయన్నారు. అధిక పోషకాలు పూడికమట్టిలో ఉంటాయని పరిశోధనలో తేలిందని, ఈ మట్టి వాడడం వలన 50శాతం రసాయనిక ఎరువుల వినియోగం తగ్గడం జరుగుతుందన్నారు. ఈ మట్టి ప్రాంతం మొక్కలు పెరగడానికి అవసరమైన కార్బన్, నైట్రోజన్ అణువులను అందించడం ద్వారా ప్రధాన జీవపోషకాల సైక్లింగ్‌ను చేస్తుందని వివరించారు.



# బోర్‌వెల్ కింద పడి మైనర్ బాలుడి మృతి

బయ్యారం,జూన్17,ప్రభాతవార్త: మండలంలోని మిర్యాలపెంట గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం రాత్రి బోర్‌వెల్ కింద పడి మైనర్ బాలుడు హిడ్మ (14)మృతిచెందాదని బయ్యారం ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మిరియాల పెంట గ్రామంలో రైతు పొలంలో బోర్‌వెల్ వేసి రాత్రి బోర్‌వెల్ కిందనే పడుకున్నాడు. లారీ డ్రైవర్ గమనించకుండా బోర్‌వెల్ సిబ్బంగా పనిచేస్తున్న హిడ్మపై నుండి బోర్‌వెల్ వాహనం వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని మామ చుక్క పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మరిపెడ,జూన్17,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాదులు దరిచేరకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. మంగళవారం మండలంలోని బీమరాజుపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లునొప్పులు, బిపి, షుగర్, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాదులకు సంబందించి 43మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ రవి మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భోజనం చేసే ముందు కళ్లు, చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. మురికి నీరు నిల్వ ఉన్నచోట కిరోసిన్, ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్‌వైజర్‌లు సుదర్శన్, ఆచార్యులు, పల్లె దవాఖాన సిబ్బంది తరణి, చంద్రకళ, విజయ, గణీత, మాధవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకై ధరఖాస్తుల ఆహ్వానం

బయ్యారం,జూన్17,ప్రభాతవార్త: బయ్యారం మండలపరిధిలోని విద్యార్థులు హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లోని స్పోర్ట్స్ స్కూల్స్‌లో 2025-26విద్యా సంవత్సరం కోసం 4వ తరగతి ప్రవేశాలకు ఈ నెల 19న బయ్యారం జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో మండలస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దేవేంద్రచారి, వ్యాయామ ఉపాధ్యాయులు రామయ్యలు తెలిపారు. 2016-17మధ్య జన్మించి 8,9వయసు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు స్టడీసర్టిఫికేట్, పాస్‌ఫొటో, ఆధార్‌కార్డు, పుట్టినతేదీ పత్రం, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు పత్రాలతో హాజరుకావాలని కోరారు. మండలస్థాయిలో ఎంపికైన వారికి జిల్లాస్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో వసతులను మెరుగుపరుచాలి

మరిపెడ,జూన్17,ప్రభాతవార్త:



సంక్షేమ హాస్టళ్లలో వసతులను మెరుగుపరుచాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్ హాల్లో జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్ చట్టం సాధన కోసం కెవిపిఎస్ 102సామాజిక సంఘాలను ఐక్యం చేసి సబ్‌ప్లాన్ చట్టం సాదించడం జరిగిందన్నారు. సుమారు 128రకాల కులవివక్ష రూపాలను గుర్తించి వాటిని రూపుమాపేందుకు ప్రత్యేక కమిషన్ కొరకు పోరాడిందన్నారు. ఈ నెల 25,26తేదీల్లో జిల్లాకేంద్రంలోని పెరుమాళ్ల జగన్నాధం భవన్‌లో సామాజిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు బీపిరి యాకయ్య తెలిపారు. నాయకులు చింత ఎల్లయ్య, దొనక దర్గయ్య, పేటిక వెంకట్రాములు, మహేందర్, ప్రశాంత్, వెంకన్న, అనిల్, శేఖర్, రవి, ఎల్లయ్య, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పి

బయ్యారం,జూన్17,ప్రభాతవార్త: బయ్యారం పోలీస్ స్టేషన్‌ను మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులపై ఆరా తీశారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణా, గంజాయి అక్రమ రవాణాను అరికట్టాలని యువత గంజాయి బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఎస్పి వెంట డిఎస్పి తిరుపతి రావు, సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# సాయిపల్లవి హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని సాయిపల్లవి హాస్పిటల్ యాజమాన్యంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పిర్యాదు అందింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని నెహ్రూసెంటర్‌లో ఉన్న సాయిపల్లవి హాస్పిటల్‌కు మండలంలోని ముదుపుగల్ గ్రామానికి చెందిన బయ్య గంగమ్మ అనే మహిళ చికిత్స కోసం వస్తే అవసరం లేని చికిత్స చేసి వారం రోజుల్లో రూ.లక్ష రూపాయల వరకు దుండుకున్నారని వ్యాది తగ్గించకపోగా బార్యభర్తలను అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపించారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు జెర్రిపోతుల వెంకన్నతో కలసి బాధితులు సాయిపల్లవి ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారికి పిర్యాదు చేశారు.

# బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ


మహబూబాబాద్ టౌన్,జూన్17,ప్రభాతవార్త: ప్రొఫెసర్ కంచె ఐలయ్య సోదరుడు శాస్త్రవేత్త కంచె కట్టయ్య అకాల మరణం చెందడంతో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం కంచె ఐలయ్యను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మంత్రి వెంట ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, బిసి సెల్ రాష్ట్ర నాయకులు మేకల వీరన్న, మేకల శివ, యుగంధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## తహశీల్దార్ కార్యాయలంలో నెట్ కష్టాలు

### ఇబ్బందులు పడ్తున్న రిజిస్ట్రేషన్‌దారులు

నెల్లికుదురు,జూన్ 17, ప్రభాతవార్త



వివిద గ్రామాల నుండి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వినియోగదారులు మండల కేంద్రంలోని తమశీల్దార్ కార్యాలయంలో గురువారం దాదాపు 4,5గంటల పాటు నెట్ స్లోగా రావడం,నెట్ రాకపోవడం వంటి నెట్ సమస్యలతో ఇబ్బందులకు గురైనట్లు పలువురు రిజిస్టేషన్ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిఇలా ఉంటే గంటలకొద్ది వేచి ఉన్నప్పటికి కార్యాలయంలో నెట్ విషయమై కార్యాలయం సిబ్బందిని అడిగినప్పటికి దాటవేసె ధోరణితో,నిమ్మకు నీరెత్తినట్లు సమాధానం ఇస్తు బుకాచించడం పద్దతి కాదని,కారణాలు తెలుపాల్సినవారే మాకేం తెలియదన్నట్లు వ్యవహరించడం తీరుపట్ల ఆగ్రహాం వ్యక్తం చేశారు.ఇప్పటికైన సంబందిత అధికారి స్పందించి రిజిస్టేషన్ కోసం వచ్చేవారి నెట్ ఇబ్బందులు,సిబ్బంది తీరు మార్చుకునేలా చర్యలు తీసుకుని,ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

చిన్నగూడూరు,జూన్ 17,ప్రభాతవార్త



బిజెపి పార్టీ దేశ ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు ఘనగాని వేణు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర,మద్యతరగతి మహిళలకు ఉచిత గ్యాస్ తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేశారన్నారు. శుత్రదేశం పాకిస్తాన్ ఉగ్రవాదులపై జరిపిన సర్జికల్ స్ట్రైక్ ఆపరేషన్ సిందూర్ విజయవంతంలో మోడీ కృషి ఆమోఘం అన్నారు. మండల సమావేశంలో ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణం చేసి ఆమోదించడం జరిగిందన్నారు. మండల జనరల్ సెక్రటరీ జాగటి శ్రీకాంత్, ఓబిసి మోర్చా నాగులపాటి శివకుమార్, యువమోర్చా బెడద మధు, ఉపాధ్యక్షుడు మద్దెల దశరథ, ఉపాధ్యక్షుడు నామరాజు పిల్లి యాకాంత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తొర్రూరు జూన్ 17 ప్రభాతవార్త

మండలంలోని వెలికట్ట శివారు టీక్యా తండా గ్రామంలో నేతా గోవత్ వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ సహకారంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల సహకారంతో సంక్షేమ పథకాలు సక్రమంగా అదే విధంగా కృషి చేస్తామన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ మొగిలి, నాయకులు రాం లాల్ నాయక్, సాగర్,సరేందర్,యాకూబ్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ఏ కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

నర్సింహులపేట.. జూన్17, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తూడి మాణిక్యం ఇటీవల విధులు నిర్వహిస్తూ ఎండ తీవ్రతకు గురై చనిపోవడం జరిగిందని చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ఆదుకోవాలని మంగళవారం మండల ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం నాయకులు రాములు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూ మృతి చెందిన మాణిక్యం కుటుంబానికి చెల్లించవలసిన ఎక్స్‌గ్రేషియా తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎంపీడీవో ఒక వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఏపీ ఇన్చార్జి నరేష్ సీఈఓ పూర్ణచందర్ టి ఏ లు, శ్రీలత సావిత్ర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయండి

నర్సింహులపేట... జూలై 17 ప్రభాతవార్త.




మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే సిబ్బందికి ఫిర్యాదు చేయాలని మండల విద్యుత్ శాఖ అధికారి పాండు నాయక్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో బొజ్జన్నపేట గ్రామంలో పొలం బాటు కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రమాదకరంగా ఉన్న లైను మరియు ఎటువంటి వైరు ట్రాన్స్ఫారం వద్ద ఫీజులు సమస్యలు ఉంటే రైతులు సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలని విద్యుత్ శాఖ అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ మరమ్మతులు చేయకూడదని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో లైవ్ ఇన్స్పెక్టర్ కిషన్ నాయక్ లైన్మెన్ చలమయ్య సిబ్బంది తద్యలు పాల్గొన్నారు.

## పోడు భూములకు ట్రెంచ్ కొడుతుంటే అడ్డుకున్న గిరిజనులు

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 17



సాగు చేసుకుంటున్న పోడు భూములను ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్ కొడుతుంటే గిరిజనులు అడ్డుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది బాధిత గిరిజనులు తెలిపిన ప్రకారం మండల కేంద్రంలోని ఇనుగుర్తి సెక్షన్ లో గల సౌత్ బీటులోని 1149 కంపార్ట్మెంట్ నెంబర్లో గత కొన్ని సంవత్సరాలుగా పాతతండ కు చెందిన దాదాపు 50 మంది గిరిజన రైతులమైన మేము పోడు చేసుకుంటున్నామని అలాంటిది ఉన్నఫలంగా అధికారులు ట్రెంచ్ కొట్టడం అన్యాయం అని రైతులు ఆరోపిస్తున్నారు కాగా కంపార్ట్మెంట్ నెంబర్ 1149లో గిరిజన పోడు రైతులు అటవీ భూమిని ఆక్రమించకుండా ట్రెంచ్ పనులను మంగళవారం జెసిబి సహాయంతో అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు మరియు అటవీ అధికారులు సంయుక్తంగా కలిసి కందకం పనులను ప్రారంభించగా ఎన్నో సంవత్సరాల నుండి పోడు చేసుకుంటున్న మా భూములను స్వాధీనం చేసుకొని మా పొట్ట కొట్టవద్దని గత ప్రభుత్వంలో ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇచ్చారని గిరిజన మహిళలు,రైతులు జెసిబి ముందు బైఠాయించి ఆందోళన చేశారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోడు చేసుకునే రైతులు వారంలోపు భూమికి సంబంధించిన పత్రాలు,ఆధారాలు ఉంటే అటవీ అధికారులకు సమర్పిచాలని అప్పటివరకు ట్రెంచ్ పనులను నిలిపివేయలని అటవీ అధికారులను కోరుతు సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారుఇట్టి భూముల విషయమై డిఎం మాధవిని వివరణ కోరగా అవి ఫారెస్ట్ మరియు కార్పొరేషన్ భూములని ఇదివరకే వారికి నోటీసులు ఇచ్చామని ఇప్పటికైనా పోడు భూములకు సంబంధించిన పత్రాలు అధికారులకు సమర్పించాలని కోరారు

# తొర్రూరు వార్త

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నెల్లికుదురు,జూన్ 17, ప్రభాతవార్త



బిసి యువనాయకుడు,రాబోవు స్దానిక సంస్దల ఎన్నికల్లో జడ్పిటీసి పదవిని ఆశిస్తున్న అశావాహుల్లో ఒకరైన మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆకుతోట సతీష్ జన్మధిన వేడుకను మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో గురువారం పలువురు కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తల నడుమ జన్మధిన కేక్‌ను కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు.అనంతరం పుట్టినరోజును పురష్కరించుకుని మండల కేంద్ర నెల్లికుదురు,రామన్నగూడెం ప్రాథమికోన్నత పాఠశాలల్లోని విద్యార్ధులకు నోటుపుస్తకాలను అందచేశారు.అయా కార్యక్రమాల్లో జిల్లా పార్టీ నాయకులు కాసం లక్ష్మారెడ్డి,మండల యూత్ కాంగ్రేస్ అద్యక్షులు మద్ది రాజేష్,రావుల సతీష్,పులి వెంకన్న,వెన్నం క్రాంతి,సలుగు హన్మంతు,మౌనేందర్,గంగిడి ఎల్లారెడ్డి,బొల్లు లింగమూర్తి,దొంతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాబ్జిని పరామర్శించిన నాయకులు

నెల్లికుదురు,జూన్ 17, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,ఏసి విబి పంక్షన్‌హాల్ యజమాని వేముల బాబ్జి ఇటీవల కొన్ని రోజులుగా వెన్నెముక నొప్పితో బాదపడ్తూ,శస్త్ర చికిత్స చేసుకుని మండల కేంద్రంలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటాన్నారు.ఈ క్రమంలో గురువారం బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మండల కాంగ్రేస్ అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు,పెరుమాండ్ల జగన్‌లు మర్యాధ పూర్వకంగా కలుసుకుని ఆయన ఆరోగ్య పరిస్దితులను అడిగి తెలుసుకున్నట్లు వారు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణి

చిన్నగూడూరు,జూన్17,ప్రభాతవార్త

చిన్నగూడూరు మండలకేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి బీమ్లనాయక్, మండల అభివృద్ధి అధికారి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు రమేష్, శేఖర్, వెంకన్న, జహంగీర్, రమేష్, శ్రీను, ఉప్పలయ్య, రామచంద్రు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడులను కాపాడుకోవాలి

కేసముద్రం, జూన్ 17, ప్రభాతవార్త




ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిలు అన్నారు. మండలంలోని కల్వల గ్రామంలో మంగళవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ బడులు సామాజిక వారసత్వ సంపదను పెంపొందిస్తాయని, నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పథకాలను ఆదరిస్తున్న విధంగానే ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను కూడా ఆదరించాలన్నారు. తల్లిదండ్రులందరు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో తమ కుమారుడిని చేర్పించిన నర్సింహులగూడెం ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్‌కె సయ్యద్‌ను వీరు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ పాఠశాల నుండి ఎస్ఎస్‌సి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులు తేజస్విని, వెన్నెల, శివానిలను కూడా అభినందించారు. నగదు బహుమతులు అందజేసారు. బడిబాట సందర్భంగా కల్వల పాఠశాలలో 65 మందిని చేర్పించిన హెచ్ఎం, ఉపాధ్యాయులను డిఇఓ, మార్కెట్ చైర్మన్‌లు సన్మానించారు. అనంతరం బాటిబాట ర్యాలీ నిర్వహించగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బండారు నరేందర్, సెక్టోరియల్ అధికారులు ఆజాద్, అప్పారావు, ఎమ్మీఓ యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీసుల గుడుంబా దాడులు

### 37 లీటర్ల గుడుంబా, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం

గూడూరు, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలోని అప్పరాజుపల్లి, దుబ్బగూడెం గ్రామాల్లో మంగళవారం ఎక్సైజ్ అధికారులు గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 37 లీటర్ల గుడుంబాను సీజ్ చేయడం జరిగిందని, ఇందుకు బాధ్యులైన 13 మందిపై 5 కేసులు నమోదు చేసి 7 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. గుడుంబా దాడుల్లో అదుపులోకి తీసుకున్న అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన షేక్ యాస్మిన్, దేవులపల్లి సాలమ్మ, మల్లబోయిన వీరయ్య, ధరావత్ లాలు, నోముల శోభ, మన్నెం కరుణాకర్, పింగ్రాల భూషమ్మ, ఆలేటి లచ్చమ్మ, దుబ్బగూడెంకు చెందిన ధరంసోత్ విజయ, ధరంసోత్ కమిలి, ధరంసోత్ స్వరూప, భూక్య మౌనిక, పూనెం వెంకన్నలను గూడూరు తహసిల్దార్ నాగభవాని ముందు మంగళవారం బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సిహెచ్ నాగేశ్వర్‌రావు, ఎస్ ఎన్ రజిత, మహబూబాబాద్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ కిరీటి, గూడూరు ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరి, ఇతర సిబ్బంది పాల్గొన్నట్లు సిఐ భిక్షపతి తెలిపారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా ఎల్లయ్య

కేసముద్రం, జూన్ 17, ప్రభాతవార్త



కేసముద్రం మండల టిడిపి అధ్యక్షుడిగా ఏశబోయిన ఎల్లయ్య ఎన్నికయ్యారు. కేసముద్రంలో మంగళవారం టిడిపి మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా యాసారపు నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బోడకుంట్ల సత్యనారాయణ, కార్యదర్శులుగా గూడేలు ముత్తయ్య, గుగులోతు లక్ష్మణ్, భూక్య లచ్చిరాం, ఆవుల సారయ్య, షేక్ దలాల్‌షరీఫ్, కోశాధికారిగా గుర్రాల స్వరూపలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ పార్లమెంట్ అడహక్‌కమిటీ సభ్యుడు కొండపల్లి రాంచందర్‌రావు, పార్టీ పరిశీలకులు యనాల అనంతరెడ్డిల నేతృత్వంలో మండల కమిటీ ఎన్నిక జరగగా ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి పుల్లయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శులు ఎండి ఇమామ్, వెంకటనారాయణ, పార్లమెంటు మాజీ అధికారప్రతినిధి ప్రేమ్‌చంద్‌లతో పాటు వీరస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

గార్ల, జూన్17 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రప్రభుత్వ నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు ఇంటి నిర్మాణం చేపట్టి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఎంపిడిఓ మంగమ్మ సూచించారు. ఇండ్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మండల పరిధి సత్యనారాయణపురం గ్రామపంచాయితీ ఇందిరానగర్ తండాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన నలుగురు లబ్దిదారుల ఇంటి స్థలాలలో మంగళవారం ఇంటినిర్మాణం కోసం ముగ్గుపోసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మంగమ్మ మాట్లాడుతు ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు తప్పక పాటించి ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, నిబంధనలకు అనుగుణంగా ఇంటినిర్మాణం సకాలంలో పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం బిల్లు మంజూరు చేస్తుందని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, హౌసింగ్ ఏఈ ప్రియాంక, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కమిటి సభ్యులు, తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

గార్ల, జూన్17 ప్రభాతవార్త:



మండల పరిధి అంజనాపురం గ్రామంలో కఠిక పేదరికం అనుభవిస్తున్న కుటుంబ యజమాని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వాంకుడోత్ మంగిలాల్ కుటుంబానికి భూక్య రాంకుమార్ ఆర్థిక చేయూతనందించారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు కాస్తా దూరం కావడంతో కుటుంబం మరింత దీనావస్థలో ఉన్నట్లు తెలుసుకొని మానవతా దృక్పథంతో దశదిన కర్మలకు గాను బియ్యం, నిత్యావసర, తదితర సరుకులు అందించి తనవంతు మానవసేవయే మాధవసేవను నిర్వర్తించినందుకు గ్రామపెద్దలు రాంకుమార్‌ను అభినందించారు. ఉన్నతస్థాయిలో ఉన్న ప్రతిఒక్కరు తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించి సమాజసేవలో భాగస్వాములు కావాలని రాంకుమార్ కోరారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలి

### -ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంపూర్ణ

గార్ల, జూన్17 ప్రభాతవార్త:



అమ్మ ఒడిలాంటి అంగన్‌వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు ఉన్న మీ చిన్నారులను సమీపం అంగన్‌వాడి కేంద్రాలలో చేర్పించి ఆటాపాటలతో అందించే తల్లిఒడిలాంటి విద్యను మీ చిన్నారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంపూర్ణ కోరారు. అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో మండలంలోని గోపాలపురం సెక్టార్ పరిధి శేరిపురం గ్రామంలో సిరిపురం అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరభ్యాసం, ఈసిసిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తు పౌష్టిక ఆహారంను మీపిల్లలు సద్వినియోగం చేసుకునేలా చూసుకోవాలన్నారు. అంగన్‌వాడి టీచర్లు నాగమణి, స్వరూప, సీత, మీనాబాయి, చిన్నారులు, పిల్లల తల్లులు, గ్రామపెద్దలు, తదితరులున్నారు.




## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి

గూడూరు, జూన్ 17, ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవాలని, అప్పుడే గ్రామాలలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని మదనాపురం, పొనగోడు, రాములుతండా, చిర్రకుంటతండా, పడమటితండా గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడంతో పాటు గృహనిర్మాణాలకు భూమిపూజ చేసారు. అదేవిధంగా పొనుగోడులోని రైతువేదిక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు అందజేసారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి లబ్దిదారుడు తప్పకుండా ఇళ్లు నిర్మించుకోవాలని, వారికి దశలవారీగా రూ.5లక్షల బిల్లులు వస్తాయని తెలిపారు. గ్రామాలలో పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ నాగభవాని, ఎంపిఓ సత్యనారాయణ, పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గూడూరులో గంజాయి పట్టివేత

గూడూరు, జూన్ 17, ప్రభాతవార్త

గూడూరు బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం పోలీసుల వాహనాల తనిఖీ సమయంలో ఓ ద్విచక్రవాహనంపై ముగ్గురు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న 3 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు. ఈమేరకు గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు సంబంధిత వివరాలను విలేకరులకు వెల్లడించారు. ముందస్తు విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం గూడూరు బస్టాండ్ సెంటర్‌లో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనంపై తరలిస్తున్న 3 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లాకు చెందిన నాక దేవిడ్‌రాజ్, మధుగయిన్, గూడూరు మండలంలోని లైన్‌తండాకు చెందిన భూక్య సురేష్‌లు ఈ ఎండు గంజాయిని ఒడిస్సా నుండి గూడూరుకు తరలిస్తున్న క్రమంలో పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని తెలిపారు. గంజాయితో పాటు వారు ఉపయోగించిన ద్విచక్రవాహనాన్ని కూడా సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ బి బిచ్చానాయక్, పిసిలు ఎన్ రాజేష్, కె ప్రణీత్, ఎస్ అప్పు, ఎన్ సుధాకర్, సిసిఎస్ మహబూబాబాద్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.మంగళవారం కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హల్‌లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అత్యాచార ఘటనలకు సంబంధించిన జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి కలెక్టర్, కమిటీ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషా హాజరయ్యారు. ముందుగా ఎస్సీ,ఎస్టీ కేసుల గురించి, వాటి పరిష్కార తీరుపైన కమిటీ సభ్యులు చర్చించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కేసులను త్వరగా పరిష్కరించడంతో పాటు వచ్చిన బడ్జెట్ ప్రకారం పెండింగ్ లేకుండ బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తున్నామన్నారు.జిల్లాలో జరుగుతున్న సివిల్‌రైట్స్ డే కార్యక్రమం లో కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఎస్సీ సబ్ క్యాటగిరి బిల్‌గురించి సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఈ నెల 15నుండి వచ్చే నెల 15వ తేదీ వరకు జిల్లాలో ఎంపిక చేసిన 9గ్రామ పంచాయతీలలో గిరిజనుల సమస్యల పైన ప్రధానమంత్రి అభ జన్ భగీదారి అభయాన్ కార్యక్రమం జరుగుతుందని, ఇందులో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, కిసాన్ క్రెడిట్ కార్డు మొదలగు అవసరాలు ఉన్న గిరిజనులు దరఖాస్తులు ఇవ్వవచ్చని, ఈ అంశాన్ని క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లాల్సిందిగా కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఏసీపీలు, డి. ఎస్.డి.ఓ. విక్రమ్, డిపోఓ స్వరూప, జిల్లా మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్, డీఈవో భోజన్న, ఈడి ఎస్సి కార్పొరేషన్ మాధవిలత, కమిటి మెంబెర్‌లు ఉపేందర్, సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో టీజీ ఈసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 17 ప్రభాతవార్త :*
టీజీఇసెట్-2025 అడ్మిషన్‌లను యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో స్లాట్ ఎంచుకున్న విద్యార్థులకు రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం కౌన్సెలింగ్ ప్రారంభించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ కౌన్సెలింగ్ సెంటర్ ఇన్‌ఛార్జ్ రెహమాన్ విద్యార్థికి ఆర్‌ఒసీ (రిజిస్ట్రేషన్ కమ్ వెరిఫికేషన్ ఫారమ్)ను అందజేశారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ జూన్ 17, 18, 19 తేదీల్లో ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇ.అంజన్‌రావు, ఎస్.సుధీర్, ఎ.శ్రీలత, డాక్టర్ నహేదాపర్వీన్, ఎ.రాజేష్, డాక్టర్ బి.సదానందం, డాక్టర్ హెచ్.రమాదేవి, డాక్టర్ టి.సంజీవ్ కౌన్సెలింగ్ సెంటర్‌లో పాల్గొన్నారు.



# అవధులు లేని ఆనందంలో అన్నదాత

## జిల్లాలో 61 వేల 666 మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలు జమ

## భూమి కలిగిన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు జమ

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*



చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకంలో భాగంగా... పంట పెట్టుబడి సాయం అందిస్తున్నదని.. ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద..జిల్లాలో 61 వేల మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో 86234 మంది రైతులకి గాను 103 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా 61666.( 48 కోట్లు) మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందని, మిగిలిపోయినటువంటి రైతులకు వారం పది రోజులు లోపల వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు జమ చేయబడతాయని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతన్నకు భరోసా కల్పించిన ప్రభుత్వం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, జూన్ 17 ప్రభాతవార్త :*



చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకంలో భాగంగా పంట పెట్టుబడి సాయం అందిస్తున్నదని, ఇందులో భాగంగా వానాకాలం 2025కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో ఇప్పటివరకు 1,35,602మంది రైతులకి 106.08కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమచేయడం జరిగిందని మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జనగామ జిల్లాలో 1,98,072 మంది రైతులకి గాను 240.22 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా 1,83,907 (232.83కోట్లు) మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందన్నారు. అందులో 1,66,264మంది రైతులకి గాను 176.83కోట్లు నగదు బదిలీ కొరకు ట్రెజరి నందు రాష్ట్ర ప్రభుత్వం బిల్స్‌రూపంలో సబ్మిట్ చేయడం జరిగిందని, ఇప్పటివరకు 1,35,602మంది రైతులకి 106.08కోట్లు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని, మిగతావారికి కూడా అతిత్వరగా వారి ఖాతాలో జమ అవుతాయన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని సాధించాలి

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్లు అని, నియోజక వర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషిచేయాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను కోరారు.మంగళవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని అదనపు కలెక్టర్‌లు పింకేశ్ కుమార్(స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ), జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాలతో కలిసి సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమావేశం నిర్వహించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇండ్ల ప్రగతిని సమీక్షించారు.అలాగే రెండవ విడతగా ఐదు మండలాలలో ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు అందజేయగా ఇండ్లకు మార్కింగ్ వేగవంతంగా ఇవ్వడం జరిగిందన్నారు.ఇండ్ల నిర్మాణాలలో అధికారులు లబ్దిదారునికి అండగా ఉంటూ వెన్నంటి ప్రోత్సహిస్తామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గాన్ని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం కృషిచేస్తామన్నారు.వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయిస్తామని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ నిర్మాణాలలో వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తారన్నారు. లబ్దిదారులతో నేరుగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తెలియజేస్తూ సాధ్యమైనంత వరకు ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా సహకరిస్తామన్నారు. అర్హులైన ప్రతీఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇది రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు.ప్రతీరోజు ఉదయం, సాయంత్రం గ్రామాలలోని గ్రామపంచాయతీలో సమావేశాలు నిర్వహించామని అధికారులను ఆదేశించారు.ప్రగతి సాధించని ఇండ్ల పురోగతిపై దృష్టిపెట్టి, కొంతసమయం ఇస్తూ, అవసరమైతే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఇల్లు త్వరితగతిన నిర్మించుకునే విధంగా లబ్దిదారులను ప్రోత్సహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓ డి.ఎస్. వెంకన్న, డిప్యూటీ కలెక్టర్‌లు సుహాసిని, హనుమంత నాయక్, హౌసింగ్ పిడి మాతృనాయక్, డి.ఈ.చంద్ర శేఖర్, హౌసింగ్ ఏ.ఈ.లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

*ప్రభాతవార్త సుబేదారి:*
3 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ తల్లిదండ్రులు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ హనంకొండ జిల్లా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి గారి అధ్యక్షతన 49వ డివిజన్ జులైవాడ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అంగన్వాడి సెంటర్ కి పిల్లల్ని పంపించినట్లయితే వారిలో శారీరక పెరుగుదలతో పాటు మానసిక, సామాజిక, మేధో అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్స్ అందరూ చిత్తశుద్ధితో న్యూ కరికులమ్ ప్రకారం ఫాలో అవుతూ పిల్లలని అంగన్వాడీ కేంద్రం పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి



జె.జయంతి మాట్లాడుతూ ఉదయం 9 గంటలకే అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బెల్ మోగించి ప్రీస్కూల్ కార్యక్రమాలని న్యూ టైం టేబుల్, సిలబస్ ద్వారా నిర్వహిస్తూ ప్రీస్కూల్ నమోదు, హాజరు ను పెంచి, పిల్లలని సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ సెంటర్లోనే ఉంచవలసిందిగా కోరారు. ఆరోగ్యలక్ష్మి శ్రీ ద్వారా అందించే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలోనే తినేలాగా సూచించారు. స్థానిక 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని, ఒక గర్భిణీ గా ఉన్నప్పటి నుంచి అంగన్వాడి సెంటర్స్ లో నమోదు చేసుకొని, అంగన్వాడి సర్వీసెస్ అన్ని అందుకుంటూ పుట్టిన బిడ్డకి ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు కూడా అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ టీచర్ల చే సంరక్షి ంచబడు తుందని తెలియజేశారు. అదేవిధంగా వారి కూతురైన ఆధ్యా పటేల్ మూడు సంవత్సరాలు పాపని కూడా అంగన్వాడి కేంద్రంలో జాయిన్ చేయడం జరిగింది. 30 మంది మూడు సంవత్సరాల నిండిన పిల్లలకి జిల్లా కలెక్టర్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హనుమకొండ సిడిపిఓ ఎం విశ్వజ, సూపర్వైజర్స్ వి రాజలక్ష్మి శ్రీ, ఎం జ్యోతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ డి. ప్రీతి, డిహెచ్‌ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ డి కళ్యాణి అండ్ స్టాఫ్, సఖి అడ్మిన్ హైమావతి అండ్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు ఎం ప్రసన్న, రమాతార , అంగన్వాడి హెల్పర్లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, అంగన్వాడి లబ్ధిదారులు పాల్గొన్నారు.